


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

తిరుపతి మున్సిపల్ మాజీ ఛైర్మన్ కందాటి శంకర్‌రెడ్డి టీడీపీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేశారు. వారి సేవలు చిరస్మరణీయం. వారి స్మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నాను.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# పన్నుల తగ్గింపు, ధరల అదుపు



**మహిళలకు లోకేష్ హామీ**
**ప్రశ్నిస్తే పోలీసు కేసులా?**
**సంఘటితమైతే సీఎం పారిపోతారు**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అధికంగా ఉన్న పన్నులను తగ్గించటంతో పాటు, అడ్డు అదుపూ లేకుండా పోయిన ధరలను అదుపు చేయగలమని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా చిత్తూరు పట్టణంలో సోమవారం మహిళలతో లోకేష్ ముఖాముఖి మాట్లాడారు. తమకు జరిగిన అన్యాయాలపై ప్రశ్నిస్తే మహిళలపై పోలీసు కేసులు పెడుతున్నారని లోకేష్ చెప్పారు. మహిళలంతా సంఘటితమై గొంతెత్తి నిలదీస్తే సీఎం పారిపోక తప్పదని హెచ్చరించారు. ఆసరా పథకం గురించి మాట్లాడినందుకు పలమనేరులో రాజమ్మ అనే మహిళా ఇంటికి పోలీసులను పంపించటం పట్ల లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం తెచ్చింది చంద్రబాబే నని చెప్పారు. 2014 లో చంద్రబాబు సీఎం అయిన తర్వాత మహిళలకు పసుపు కుంకుమ క్రింద రూ 20 వేల కోట్లు ఇచ్చిన విషయాన్ని మరచిపోవద్దన్నారు. టీడీపీ హయాంలో మహిళలపై ఇన్ని దారుణాలు జరిగాయా? ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. మహిళల వైపు చూడాలంటే గుండె దడపుట్టాలి, గన్ కంటే జగన్ వస్తాడని మాయమాటలు చెప్పారని విమర్శించారు. ఇంతమంది మహిళలపై అత్యాచారాలు జరిగితే ఒక్కరి గుండు అయినా

(2వ)



## అధికారంలోకి రాగానే న్యాయ విచారణ

- అక్రమకేసులపై లోకేష్ హామీ

రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులు అన్నింటిని అధికారంలోకి వచ్చిన మూడునెలల్లో కొట్టేయడంతో పాటు అందుకు కారకులైన అధికారులపై న్యాయవిచారణ జరిపించి సర్వీసు నుంచి తొలగిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం లో యువగళం పాదయాత్రలో భాగంగా అక్రమంగా అరెస్ట్ అయిన టీడీపీ కార్యకర్తలు సోమవారం

(2వ)

# 'పల్లె' ప్రశ్నిస్తోంది!

- హక్కుల హననంతో తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్న సర్పంచ్‌లు
- కేంద్రం నిధులు గుట్టుచప్పుడు కాకుండా దారిమళ్ళింపు
- టీడీపీ హయాంలో నరేగా నిధులతో రహదారులు, డ్రైయిన్ల అభివృద్ధి



వైసీపీ పాలనపై పల్లె తిరగబడుతోంది. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల హననం జరుగుతుండటంతో రాష్ట్రంలో పల్లె పాలన పడకేసింది. గ్రామస్వరాజ్యం మసకబారిపోయింది. ఫలితంగా పల్లెల ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ప్రభుత్వంపై సర్పంచ్ లు తిరుగుబాటు చేశారు. వారిని బుజ్జగించేందుకు ప్రభుత్వాధినేతలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించటం లేదు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం సమాంతర వ్యవస్థ ఏర్పాటు చేసి నిధుల దారిమళ్లిస్తున్నదని రాష్ట్రంలో పలువురు సర్పంచ్ లు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీలు రాజకీయాలకు అతీతంగా ఉండాలనే సదుద్దేశంతో ఎన్నికలు సైతం పార్టీ గుర్తులు లేకుండానే నిర్వహిస్తారు. అయినా అధికార, విపక్ష పార్టీల మద్దతుతోనే సర్పంచ్ లు విజయసాధించటం ఆనవాయితీగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో సర్పంచ్ లు ఎక్కువమంది రాజకీయాలకు అతీతంగా తమ హక్కులకోసం సొంతపార్టీ పైనే ధ్వజమెత్తుతుండటం నిజమైన గ్రామస్వరాజ్య స్ఫూర్తికి దర్పణం పడుతోంది. గ్రామ సర్పంచ్‌లకు 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా ప్రత్యేక హక్కులు సంక్రమించాయి. గ్రామసీమల అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం ఆర్థిక సంఘం నిధుల నుంచి కొంత మొత్తాన్ని నేరుగా పంచాయతీలకు జమచేస్తుంది. ప్రజాసేవ చేయాలనుకొని నూతనంగా రాజకీయాలలోకి అడుగిడేవారికి పంచాయతీపాలన ఎంతో అనుభవాన్నిస్తుంది. తర్వాత ఆ సర్పంచ్ లు ఏ స్థాయికి ఎదిగినా పంచాయతీ పాలనానుభవం ఎంతో ఉపకరిస్తుంది. అయితే

(2వ)





**మాజీమంత్రి కొల్లు రవీంద్ర అరెస్ట్**



మాజీమంత్రి కొల్లు రవీంద్రను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. కొల్లుతో పాటు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య)ను కూడా అరెస్టు

(2వ)

## అక్రమ కేసులు మానకుంటే తరిమికొడతాం

**దీపక్ రెడ్డి, ఎం ఎస్ రాజు, దూండీ రాకేష్‌ల హెచ్చరిక**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా అక్రమకేసులు బనాయించటం మానుకోవాలని టీడీపీ నేతలు హితవు పలికారు. లేనిపక్షంలో అధికార పార్టీ నాయకులను చెప్పులు, చీపుర్లు తో తరిమికొట్టే రోజు దగ్గర్లోనే వున్నదని హెచ్చరించారు. యువగళం పాదయాత్ర ప్రతినిధి లో పార్టీ సీనియర్ నాయకులు దీపక్ రెడ్డి, ఎం ఎస్ రాజు, దూండీ రాకేష్‌లు సోమవారం విలేకరులతో మాట్లాడారు. లోకేష్ పాదయాత్ర 10రోజులు పూర్తయ్యేసరికి లోకేష్‌పై రెండు, పార్టీ కార్యకర్తలు, నాయకులపై హత్యాయత్నంతో సహా దాదాపు 15కేసులు పెట్టారని ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి చెప్పారు. సుప్రీం నిబంధనలకు

(2వ)

చైతన్యరథం

https://www.telugudesam.org/

> ప్రభుత్వ పాఠశాలలకు పైపై పనులు చేసి రంగులు వేస్తూ నాడు నేడు పేరుతో అభివృద్ధి చేస్తున్నామని వైసిపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇదేనా అభివృద్ధి అంటే...
>
> - కొండ్రు మురళీ మోహన్‌రావు, మాజీ మంత్రి



# చంద్రన్న బీమా పునరుద్ధరిస్తాం : లోకేష్







తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చంద్రన్న భీమా, అభయహస్తం పథకాలను తిరిగి పునరుద్ధరిస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా చిత్తూరు నియోజకవర్గంలో సోమవారం లోకేష్ ను కలిసిన భీమామిత్ర లు వారి సమస్యలపై విన్నవించుకున్నారు. గత 13 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికి 2019 తర్వాత వైసీపీ ప్రభుత్వం తమను తొలగించిందని వారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై లోకేష్ సామకూలంగా స్పందించారు. రెక్కాడితేగాని, డొక్కాడని పేదలకు అండగా నిలిచేందుకే గతంలో చంద్రన్న భీమా పథకం ప్రవేశ పెట్టినట్టు చెప్పారు. డ్వాక్రా మహిళలకు చెందిన రూ. 2,200 కోట్ల అభయహస్తం నిధులు, భావనా నిర్మాణ కార్మికులకు చెందిన రూ.700 కోట్ల నిధులను వైసీపీ ప్రభుత్వం స్వాహా చేసిందని ఆరోపించారు. భీమా మిత్రుల సేవలను వినియోగించుకోగలమని లోకేష్ హామీ ఇచ్చారు.

**బీడీ కార్మికులనూ ఆదుకుంటాం**

వెట్టిచాకిరీకి గురవుతున్న బీడీ కార్మికులను అన్నివిధాల ఆదుకుంటామని లోకేష్ వారికి భరోసా ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా సంతపేటలో పలువురు బీడీ కార్మికులు లోకేష్ ను కలిసి వారి సమస్యలు విన్నవించారు. రేయింబవళ్లు కష్టపడుతున్నా తమకు కనీస వేతనాలు అమలుకావటంలేదని, సరైన ఆహారం లేని కారణంగా మహిళా కార్మికులు, రక్తహీనత, ఇతర అనారోగ్య సమస్యలకు గురవుతునర్నె, తమ సంపాదనలో దాదాపు 45 శాతం ఆసుపత్రులకే వ్యయం అవుతుందని చెప్పారు. కార్మిక చట్టం ప్రకారం వారానికి ఒకరోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, మహిళా కార్మికులకు 80 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, కనీస వేతనాలు, పి ఎఫ్ , ఈఎస్ఐ, వంటి సౌక్ర్యాలు కలించటం లేదని, పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. లోకేష్ వారి విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించి పక్క గృహ నిర్మాణానికి చర్యలు చేపట్టగలమని హామీ ఇచ్చారు.

**న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి హామీ**

టీడిపి అధికారంలోకి రాగానే న్యాయవాదుల సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం పలువురు న్యాయవాదులు లోకేష్ కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళుతూ యువన్యాయవాదుల నైపుణ్యాభివృద్ధి కోసం చిత్తూరులో లా అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. న్యాయ్యావాదుల మరణానంతరం కూతుమాలకు ఇచ్చే భృతిని పదిలక్షలకు పెంచాలని, ఆర్థిక భరోసాలేని న్యాయవాదుల కుటుంబాలకు ఉచిత ఆరోగ్య భీమా కల్పించాలని, మార్కెట్ ధరకు ఇళ్లస్థలాలు కేటాయించాలని, రూ.40.32 కోట్ల వ్యయంతో ప్రారంభించిన చిత్తూరు కోర్టు భవనాలకు నిధులు విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. వాటిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక న్యాయవ్యవస్థపై కక్షగట్టిందని చెప్పారు. గతంలో ఎన్నడూలేనివిధంగా న్యాయమూర్తులను అవమానిస్తూ వైసీపీ పెద్దలే పోస్టులు పెట్టి సిబిఐ విచారణ ఎదుర్కొంటున్నారన్నారు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదుల డెత్ క్లెయిమ్ లను పదిలక్షలకు పెంచటం తో పాటు బడ్జెట్ లో కేటాయించిన రూ.100 కోట్ల నిధులను విడుదలచేసేందుకు చర్యలు చేపట్టగలమని హామీ ఇచ్చారు.

**ఉద్యోగులను దగా చేశారు**

వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులను దగా చేసిందని లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం పలువురు విద్యుత్ ఉద్యోగులు లోకేష్ ను కలిశారు. కాంట్రాక్ట్ ఉదోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగులకు కనీసం జీతాలు ఇవ్వలేని స్థితిలో పుందన్నారు. అంతకు ముందు విద్యుత్ ఉద్యోగులు వారి సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

## రంపచోడవరంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం పూడిపల్లి పంచాయతీ గొందూరు ఆర్ ఆర్ కాలనీలో దేవీపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీఇంచార్జ్ శ్రీమతి వంతల రాజేశ్వరి , నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీ యర్ర వేణుగోపాల్ రాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి వంతల రాజేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపైఆమె దుయ బట్టరు ,అలాగే పోలవరం నిర్వశితుల పై ఈ వైసీపీ ప్రభుత్వం చూపుతున్న వివక్షత పై నిప్పులు చేరి, అలాగే తెలుగుదేశం పార్టీ పోలవరం నిర్వశితులకి అండగా ఉంటుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్య నిర్వాహక ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగం శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలి : నిమ్మక జయకృష్ణ

ప్రభుత్వం తక్షణమే రైతుల దగ్గర నుండి దాన్యం కొనుగోలు చెయ్యాలని పాలకొండ నియోజకవర్గం పరిధి ఆర్‌డిఓ. కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేసి రైతుల సమస్యలను పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ నిమ్మక.జయక్రిష్ణ వినతిపత్రం ఇచ్చి సబ్ కలెక్టర్ విన్నవించారు.ధ్యానం కొనుగోలు గడువు మార్చ్ నెల ఆఖరు వరకు పెంచాలి. రైతులకు నేటివరకు చెల్లించాల్సిన బకాయలు చెల్లించాలి. ఒక బస్తాకి 5 కేజీ లు ధాన్యాన్ని అదనంగా తీసుకుంటు న్నారు. రైతుల పక్షాణ నిర్లక్ష్య వైకరిని చూపిస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఖండించారు. డివిజనల్ అధికారిగా బాధ్యత తీసుకుని రైతులకు న్యాయం చేస్తారని మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ నిమ్మక.జయక్రిష్ణ రాష్ట్ర కార్యదర్శి కర్నేన. అప్పలనాయుడు.మండల అధ్యక్షులు గండి.రామినాయుడు.చేబోతుల.లక్ష్మీనారాయణ.శాశపు .సుగుణాకర్‌రావు.జాడ.శ్రీధర్.పొట్నూరు.గౌరినాయుడు. కోట.సంగంనాయుడు.సిరిపురపు.జగదీష్.కరణం.వరప ాలనయుడు.జీలకర్ర.మోహన్.మన్మధరావు.వారాడ.ధను



ంజయ్.చల్లా.శ్రీను.పొగిరి.సురేష్.మజ్జి.పురుషోత్తంనాయ ుడు.సత్యంనాయుడు.మంకు.రాము.గోగుల.అప్పారావు. శంకర్.వేణువు.విస్సు.వన్నల.రమేష్.మరియు.నాయకు లు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేసారు.



అనకాపల్లి జిల్లా కేంద్రం టీడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల కోసం సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇంచార్జీ గిరిజన శాఖ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

చైతన్యరథం
https://www.telugudesam.org/

కాపవరం ఇళ్ల పట్టాల విషయంలో తాను అడ్డుకుంటున్నానని, కోర్టుకు వెళ్లానని వైసిపి చేస్తున్న ప్రచారం అసత్యం. ఎదుట వారిపై బురదచల్లడం మానుకోకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు.
-నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే



## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి: జ్యోతుల నెహ్రూ



స్థానిక టిడిపి కార్యాలయంలో జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గం పర్యటన సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు అధ్యక్షతన గండేపల్లి మండల టిడిపి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై చంద్రబాబు పర్యటన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 15, 16వ తేదీల్లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నియోజవర్గంలో పర్యటిస్తు న్నారని 15వ తేదీ మధురపూడి విమానాశ్రయంలో మూడు గంటలకు వస్తారని నియోజవర్గంలోని ముఖ్య నాయకులు అంతా కార్లలో బయలుదేరి రెండు గంటలకు మధురపూడి చేరుకోవాలని అక్కడనుండి నాయకుడి వెంట ర్యాలీ గా బయల్దేరి గుమ్మల్ల దొడ్డిలో స్వాగతం పలికి రోడ్ షో ద్వారా గోకవరం చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తారన్నారు. అనంతరం కొత్తపల్లి, మల్లీశాల మీదుగా రాజపూడి చేరుకుని అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభిస్తారు. జగ్గంపేట చేరుకుంటామని జగ్గంపేటలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసుకున్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహం మరియు స్మారక మందిరం, ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభించి అక్కడే బహిరంగ సభలో ప్రసంగిస్తారని అనంతరం జగ్గంపేటలో జ్యోతుల నవీన్ గారి క్యాంప్ ఆఫీస్ వద్ద రాత్రి బస చేసి మర్నాడు 16వ తేదీ కాకినాడ రోడ్ లో గల హెచ్ పి బంకు పక్కన గల కాళీ స్థలంలో నియోజవర్గంలో వివిధ పదవులు పొందిన 2650 మంది ముఖ్య నాయకులతో పాటు పార్టీకి సంబంధించిన వారితో తెలుగుదేశం పార్టీ స్థితిగతులపై చర్చిస్తారని అనంతరం ప్రతి గ్రామంలో ముఖ్య నాయకులతో ఫోటోలు తీయించుకుంటారని అక్కడనుండి పెద్దాపురం నియోజకవర్గ పర్యటనకు బయలుదేరుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ప్రతి గ్రామం నుండి భారీగా జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని కోరారు.



## సమస్యలపై కలెక్టర్‌కు రైతు నాయకుల వినతిపత్రం

గత నాలుగురోజుల నుండి కొత్తగా వచ్చిన ఈ ఫిఫ్ సెర్వే ద్వారా విద్యుత్ సబ్సిడీ కోల్పోతున్న రైతుల సమస్యల పై ,విద్యుత్ పేరిట ఫిషరీస్ వారు ఎలక్ట్రికల్ వాళ్ళు రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలను అమలాపురం ఆక్వా రైతులు కలెక్టర్‌కి సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. కలెక్టర్ కూడా మరింత సానుకూలముగా స్పందించి సోమవారం మూడు గంటలకు సంబంధిత అధికారులతో మాట్లాడి రైతునాయకులను పిలుస్తామన్నారు.

# ఓటమి భయంతోనే లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు: బండారు సత్యానందరావు



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను గమనించి వైసిపి నేతలు పాంట్లు తడుపుకుంటున్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానంద్ రావు ఎద్దేవా చేశారు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో పార్టీ బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ నాయకులు సమావేశం జరిగింది. సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం జగన్మోహన్ రెడ్డికి తొత్తులుగా వ్యవహరించి పాదయాత్రకు అడ్డంకులు కల్పిస్తుందని అన్నారు. అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్న పోలీస్ అధికారులు త్వరలోనే ఖాకీ దుస్తులు వదిలి ఖైదీ దుస్తులు ధరించక తప్పదని హెచ్చరిస్తున్నాం అన్నారు.. పాదయాత్రలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం, యువ గళం వాలంటీర్లపై దాడి చేయడం కొంతమంది వైసిపి భక్తులకు పరిపాటిగా మారిందని అన్నారు. పాదయాత్రను అడ్డుకుని తెలుగుదేశం కార్యకర్తలపై దాడులు చేసిన వారిపై కాకుండా టిడిపి కార్యకర్తల పైన హత్యాయత్నం కేసులు పెట్టడం, నిబంధనల పేరుతో లోకేష్, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, పులవర్తి నాని, ఎమ్మెల్సీ దీపక్ రెడ్డిపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు.. పోలీసు అధికారులు అధికార పార్టీకి కట్టు బానిసల్లా, ఏకపక్షంగా పనిచేయడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ అయిన కనిపిస్తుందా అని ప్రశ్నించారు.కేవలం ఏపీలో మాత్రమే అడ్డంకులు కల్పిస్తున్నారు అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు సజావుగా జరిగేలా అన్ని అనుమతులు ఇచ్చి, చంద్రబాబు నాయుడు సహకరించారు. నేడు లోకేష్ పాదయాత్ర 100 కిలోమీటర్లు జరిగితేనే వైసిపి నాయకులు ఎక్కడా లేని అడ్డంకులు కల్పిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకు రారు, ప్రజల వద్దకు వెళుతున్న ప్రతిపక్ష నేతలను పోలీసులతో అడ్డుకుంటున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరించి, చట్టాన్ని ఉల్లంఘించి జగన్మోహన్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. అందుకు వంత పాడుతున్న పోలీసులు వైఖరి మార్చుకోవాలి అన్నారు. పాదయాత్రలో టిడిపి కార్యకర్తలపై దాడి చేసిన పోలీసులపై డిజిపి చర్యలు తీసుకోవాలి అని సత్యానందరావు కోరారు.. జగన్మోహన్ రెడ్డి ఎన్ని అడ్డంకులు కల్పించిన లోకేష్ పాదయాత్ర విజయవంతం అవుతుందని సత్యానందరావు ఆశాభావం వ్యక్తం చేశారు. బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఎస్, ఐటిడిపి శిక్షణా తరగతులు



పార్టీ విధి విధానాలపై పార్టీ బలోపేతానికే నేడు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి నివాసం వద్ద నేడు ఆర్‌టిఎస్, ఐటిడిపి తరగతుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇంచార్జిలు బూత్ కన్వీనర్లు మరియు ఆర్‌టిఎస్ గ్రూపులో ఉన్న నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,బూత్ కన్వీనర్లు అందరూ నిస్వార్థంగా కృషి చేసి పోలింగ్ బూత్ ల వద్ద పటిష్టంగా నిలబడాలని,నేడు సమాజంలో సామాజిక మాధ్యమాల పాత్ర ఎక్కువగా ఉందని స్వేచ్ఛగా వారి వారి భావాలును పంచుకుంటున్నారని,నేడు ఈ ప్రభుత్వం చేస్తున్న దారుణాలను, అక్రమాలను ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూకి తెలిసే విధంగా యువత పనిచేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ యార్ర వేణుగోపాలరాయుడు మాట్లాడుతూ ఆర్‌టిఎస్ గ్రూప్ యొక్క విధి విధానాలు,దానిని ఏ విధంగా ఉపయోగించాలో మరియు పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు చేపట్టవలసిన చర్యలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి వెలుగుబంటి ప్రసాద్,రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ,రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, కడియం మండల టీడిపి అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్,మార్ని వాసుదేవ్,గంగిన హనుమంతరావు, నున్న కృష్ణ,కులుకూరి కిషోర్, గంగిన నాని,పండూరి అప్పారావు, పుక్కల సత్తిబాబు, ప్రత్తిపాటి రామారావు చౌదరి,బొప్పన నానాజీ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడుతో తుని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి యనమల దివ్య భేటీ అయ్యారు.తనను తుని నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



పేద ప్రజలకు కన్నీళ్లు తెప్పించడమే వైసిపి ప్రభుత్వం 44 నెలల్లో సాధించిన ప్రగతి .ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు బ్రతికే పరిస్థితి లేకుండా పోయింది.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# పల్నాడులో ఊసేలేని వరికపూడిశాల ప్రాజెక్ట్

ఎం. దారునాయక్



పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి ఎం దారు నాయక్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా వినుకొండ వచ్చి రాజకీయాలు మాట్లాడరే కానీ అభివృద్ధి గురించి ఒక్క మాట మాట్లాడలేదు. ఏదో చేస్తాడని ప్రజలు వైకాపా కి 151 సీట్లు ఇస్తే అభివృద్ధి ని వదిలేసి రాజకీయాలు చేస్తున్నారన్నారు. వరికపూడిశాల ప్రాజెక్ట్ గురించి జీవో ఇచ్చి ఏదో ఉద్ధరిస్తున్నట్లు సంబరాలు చేసుకున్నారు తప్ప, వినుకొండ లో ముఖ్యమంత్రి వరికపూడిశాల ప్రాజెక్ట్ గురించి ఒక్క మాట మాట్లాడకపోవటం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి పక్కనే ఉన్న వినుకొండ, మాచర్ల శాసన సభ్యులు కూడా వరికపూడిశాల ప్రాజెక్ట్ పై నోరు మెదపలేదన్నారు. పర్యావరణానికి అనుమతులు లేకుండా, ప్రజలకు మాయ మాటలు చెప్పి పేద ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పడితే పల్నాడుకి ఉన్న తాగునీరు, సాగునీరు సమస్య తీరుతుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే ప్రాజెక్ట్ ను గాలికి వదిలేసి, శాసన సభ్యులు కమిషన్లు తీసుకుంటూ వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. ప్రతి బడ్జెట్ లో వరికపూడి శాల ప్రాజెక్ట్ కు నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించి, సంబరాలు చేస్తున్నారే తప్ప ఆచరణ మాత్రం సూన్యం. ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయకపోతే ఓట్లే అడగమని చెప్పిన ఇరువురు శాసన సభ్యులు, ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్తారు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కోటా నాయక్, ఎస్టీ సెల్ నాయకులు రామావత్ బాలాజీ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జేబులు నింపుకుంటున్న మట్టి మాఫియా



జగనన్న కాలానిలకు మట్టి తొలకం పేరుతో తాడికొండ నియోజక వర్గంలోని తాడికొండ మండలం లచ్చన గుడిపూడి గ్రామం లో అర్ధరాత్రి పూట కొండల్ని పిండి చేస్తూ విచ్చల విడిగా ప్రవేటు వెంచర్లకు మట్టి తోలుతు జేబులు నింపుకుంటున్న మట్టి మాఫియా అరికట్టి వాటిని ఆపించి విచారణ జరిపించాలని, అదే విధముగా తాడికొండ మండలం లాం గ్రామం లో జొన్నలగడ్డ అడ్డరోడ్డు ప్రక్కన, మహిళా కళాశాల వెనుక కొండపోరంబోకు లోని ప్రభుత్వ స్థలాలను కొందరు వ్యక్తులు ప్లాట్లు వేసి అమ్ముతున్నారు. దానిని కూడా అరికట్టాలని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద నిరసన తెలిపి గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడికొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది .

## పేదల ఇళ్ల తొలగింపుపై టిడిపి నిరసన

స్థానిక లింగవరం రోడ్ లోని ఇరిగేషన్ స్థలంలో గత పది ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదల ఇళ్ళ తొలగింపును మున్సిపల్ అధికారులు చేపట్టారు . ఇరిగేషన్ స్థలానికి అనుకుని ఒక వ్యక్తికి ప్రైవేట్ స్థలం ఉండడంతో ఆ వ్యక్తి కోర్టులో వేసినట్లు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఆ పేదలకి మూడు నెలల క్రితమే నివేశన స్థలాలు మంజూరు చేసామని, అయినా వారు అక్కడికి వెళ్లకపోవడంతో ఈరోజు వాటిని తొలగిస్తున్నట్లు చెప్పారు . అయితే తమకు ఎటువంటి స్థలాలు ఇవ్వలేదని బాధితులు వాపోతున్నారు. అధికారుల సమక్షంలో ఇళ్లను నేలకొల్చడం మొదలుపెట్టారు. దాంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. బాధితుల రోదనలతో ఆ ప్రదేశం గందరగోళంగా మారింది. ఆక్రమణదారులకు నెలరోజులు సమయం ఇచ్చి వారికి నివేసిన స్థలాలు ఏర్పాటు చేసి అప్పుడు తొలగించాలని రావి వెంకటేశ్వరావు అడగడంతో సమస్య సద్దుమణిగింది.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామంలో ఎంపీపీ స్కూల్ నందు న్యూ హెూప్ మినిస్ట్రీస్ సంస్థ చిల్లకల్లు వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి,దంత మరియు జనరల్ వైద్య శిబిరం అమెరికన్ డాక్టర్లచే శంకర నేత్రాలయం గుంటూరు, మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం వారి సహకారంతో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ న్యూ హెూప్ సంస్థ వారు గత 20 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని న్యూ హెూప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన రెవరెండ్ పి. ప్రభుదాస్ మరెన్నో సేవలు నిర్వహించాలని అన్నారు.

## ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సు

దాచేపల్లి పట్టణంలోని విజయ భాస్కర కళ్యాణమండపంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సు గురజాల మాజీ శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు సారధ్యంలో నిర్వహించారు. సుమారు 5000 మంది ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు పాల్గొని విజయవంతం చేశారు. ముందుగా దాచేపల్లి పార్టీ కార్యాలయం నుండి వేలాదిమంది ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు భారీ ర్యాలీ చేపట్టి బంగ్లా సెంటర్లో భారీ గజమాలతో యరపతినేని శ్రీనివాసరావుని, వచ్చిన ముఖ్య అతిథులని సన్మానించుకోవడం జరిగింది.



## ప్రత్యేక పూజలు

ప్రత్తిపాడు నియోజకవర్గం గుంటూరు రూరల్ గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న 47వ డివిజన్ లో అపార్టుమెంటులలో పార్టీని బలోపేతము చేయటానికి ఓటరుతో ముఖాముఖ కార్యక్రమం నిర్వహించారు. లోకేష్ యువగళం పాదయాత్ర 100కి.మీ. పూర్తి అయిన సందర్భంగా వెంకటేశ్వర కాలనీ సాయిబాబా గుడి, సరస్వతి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ మాకినేని రత్తయ్య, పరిశీలకురాలు, భీమనేని వందనాదేవి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## మితిమీరిపోతున్న వైసిపి అరాచకాలు

నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద షేక్ రెహమాన్ అనే వ్యక్తి ఆత్మహత్యయత్నం. ఆర్టీసి బస్టాండ్ వద్ద తన దుకాణాన్ని వైసీపీ నాయకులు అన్యాయంగా తొలగించారని ఆవేదన. వైసీపీకి చెందిన ఖదర్ బాషా, కోటిరెడ్డి తన దుకాణం తొలగింపుకు కారణమని ఆరోపిస్తున్న బాధితుడు. మాజీ మంత్రి కాసు బ్రహ్మానందం రెడ్డి హయాంలో తమకి దుకాణాన్ని కేటాయించారని వెల్లడి. అదే సమయంలో స్పందన కార్యక్రమానికి వచ్చిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు,టీడీపీ నాయకులు. హుటాహుటిగా బాధితుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.



ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పొన్నూరు పట్టణంలోని 18 వార్డ్ లో పర్యటిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్.



నూజండ్ల మండలం రవ్వరం గ్రామంలో జరిగిన కొండ గురున్నాధ స్వామి తిరుణాళ్ల సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానాలు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలని సందర్శించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్‌పై ప్రజలకు నమ్మకం పోయింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదు. రైతుకు గిట్టుబాటు ధరలు కల్పించలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉంది. అభివృద్ధి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.
- షేక్ అబ్దుల్ అజీజ్, పార్లమెంటు టిడిపి అధ్యక్షులు



## "ఇదేమి ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమం మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్



వాకాడు మండలం -క్లస్టర్-10 ఇంచార్జి దువ్వూరు మధు రెడ్డి సూచనల మేరకు, మండలంలోని జమీన్ కొత్తపాలెం గ్రామం నందు, ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలుపుతూ వారి అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ వాణిజ్య విభాగం సభ్యులు బాలచంద్ర అయోధ్య , నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షుడు రౌతు రమణయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కావలి మనోహర్, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన



యర్రగొండపాలెంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆసక్తి కరమైన సంఘటన చోటు చేసుకుంది. పల్లీలు అమ్మే బండి దగ్గరకు వచ్చిన ఇంచార్జ్ ఈ పల్లీలు అమ్మితే మొత్తం ఎంత వస్తుంది అని అడగగానే,రెండు వేలు వస్తాయి సార్ అంటూ చెప్పడంతో, వెంటనే రెండు వేలు తీసి ఇచ్చి, ఈ పల్లీలు మొత్తం మా వాళ్లకు ఇచ్చేయ్ అనడంతో,ఆ వృద్ధుడి కళ్లలో ఆనందం అంతా ఇంతా కాదు.

# మున్సిపల్ అధికారులు ఏమయ్యారో అర్థకావడం లేదు : మాలేపాటి



కావలి పట్టణ 38వ వార్డులో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని ప్రజలకు తినుబండారాలు పంచుతూ తమాషాగా వారితో మాట్లాడుతూ సమస్యలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ వైసిపి పరిపాలన పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చూస్తే అర్థమవుతుందన్నారు. ప్రజలు వేలాదిగా తరలివచ్చి లోకేష్‌కి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలు పాదయాత్రకు సంఘీభావంగా ఆయన వెంట నడు స్తున్నారని అన్నారు.ఈ వార్డులోనే కాక కావలి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై మున్సిపల్ అధికారులు ఎటువంటి కార్యక్రమాలను చేపట్టిన దాఖలాలు లేవని మండిపడ్డారు . కనీసం ఫోన్ చేస్తే స్పందించే స్థితిలో మున్సిపల్ అధికారులు లేకపోవడం శోచనీయమన్నారు.వైసిపి నాయకులు నోరు అదుపులో ఉంచుకుని మాట్లాడాలని.. మీకు రోజులు దగ్గరబడ్డాయని హెచ్చరించారు. కేవలం అరకొర సంక్షేమ పథకాలపైనే జగన్మోహన్ రెడ్డి దృష్టి పెట్టి, అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పరిపాలన బాగా ఉండేదన్న అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేయకూడదని ప్రజలు నిశ్చయించుకున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్‌తోపాటు కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ కిషోర్ బాబు, యూనిట్ ఇంచార్జ్ మరియు పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వేటూరి శివ, వార్డు అధ్యక్షులు బెజవాడ రవీంద్ర, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల శివకుమార్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మల్లి రమణయ్య, 31వ వార్డు పార్టీ ఇంచార్జ్ మంచాల ప్రసాద్, నెల్లూరు పార్లమెంటు యువత అధికార ప్రతినిధి జంపాని వంశీ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి బెజవాడ మనోజ్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు కత్తి ఆదిశేషయ్య, దగదర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రహీం, వార్డు ఉపాధ్యక్షులు కరసాల భాస్కర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఇంటూరి భాస్కర్ నాయుడు, ఘట్టమనేని మనోహర్, గోగినేని సుబ్బారావు, పత్తిపాటి వెంగబాబు, గోగినేని శ్రీనివాసరావు, ముప్పలనేని సత్యనారాయణ, తాళ్లూరు కృష్ణ, నలమోతు శ్రీనివాసులు, గొట్టిపాటి రాము, వరికుంట్ల నారాయణ, తిరుపతి, ఖాదర్ బాషా, హరీష్, సాయి, కే నాగరాజు, మహిళ నేతలు పల్లపు జయశ్రీ, ఆది లక్ష్మమ్మ, కె కొండమ్మ, షేక్ నస్రిన్, ఎం కోటేశ్వరి, పి శకుంతల,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలి



గూడూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిల దీసేందుకు, వైసిపి ప్రభుత్వ వైఫ ల్యాలను ప్రశ్నించేందుకు "ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి " కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ విఘ్నేశ్వర ఆలయంలో గూడూరు నియోజకవర్గ ఇంచార్జి పాశం సునీల్ కుమార్ ప్రత్యేక పూజలు చేయించారు. గూడూరు పట్టణం, 24వ వార్డులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్,మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి,తిరుపతి పార్ల మెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పరసా వెంకట రత్నం, పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ, శీలం కిరణ్ కుమార్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్, తిరుపతి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ శివ కోట రెడ్డి , భాస్కరరె డ్డి,చెంచు రామయ్య, శ్రీపతి బాబు, విజేత, మట్టెం శ్రావణి,లీలావతి, రహీం నియోజకవర్గం మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి, దోపిడిల బారి నుండి కాపాడండి : అఖిలపక్షం

కావలి నియోజకవర్గంలో జరుగుతున్న దోపిడీ, అవినీతిపై విచారణ జరిపించాలని కోరుతూ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక, కావలి వారి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం వద్ద అఖిల పక్షాల మద్దతుతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించగా, కావలి నియోజక వర్గంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ పాల్గొన్నాయి.



"దోపిడీ రాజ్యం దొంగల రాజ్యం - పోవాలి", "ప్రతిపక్షాల ఐకమత్యం వర్ధిల్లాలి", "కావలి నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలి" అనే నినాదాలు చేశారు. ఈ నియోజకవర్గంలో జరుగుతున్న దోపిడీలకు మరియు అవినీతి కార్యక్రమాలపై ఆర్డీవో స్పందించి వెంటనే విచారణ చేపట్టాలని ఆయనకు వినతి పత్రాన్ని అందించారు.

నాలుగేళ్ల వైసిపి పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలు, భూకబ్జాలు తప్ప అభివృద్ధి శూన్యం. అబద్ధపు హామీలతో జగన్ అధికారంలోకి వచ్చారు.

– పుట్టా సుధాకర్ యాదవ్, టీటీడి మాజీ ఛైర్మన్



# పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించుకుందాం

గుంతకల్లు మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్



గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ క్యాంప్ కార్యాలయం నందు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు జితేంద్ర గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్,టీడీపి నాయకులు,వార్డు ఇన్చార్జిలు,కౌన్సిలర్లు తో సమావేశం నిర్వహించడం జరిగింది.. జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ మార్చి నెలలో రాబోయే పట్టభద్రుల ఎన్నికలకు సమయం తక్కువగా ఉన్నందున గుంతకల్లు నియోజకవర్గం టిడిపి నాయకులు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, గ్రామ టీడీపీ నాయకులు కలిసికట్టుగా మీ గ్రామంలో, మీ వార్డులో, ఉన్న పట్టభద్రుల దగ్గరికి వెళ్లి జగన్ రెడ్డి వచ్చాక యువతకు, ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులకు జగన్ రెడ్డి ప్రభుత్వం తీరని అన్యాయం చేసాడని, నిరుద్యోగులకు ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ వదులుతానని, అధికారంలోకి వచ్చిన వారంలో సీపీస్ రద్దు చేస్తానని ఉద్యోగస్తులను మోసం చేసాడని, రాష్ట్రంలో నిత్యవసర సరుకులు, పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయని పట్టభద్రులకు,ప్రజలకు తెలియజేసి పశ్చిమ రాయలసీమ తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించలని కోరారు.. అలాగే జగన్ రెడ్డికి బుద్ధి చెప్పలని జితేంద్ర గౌడ్ గారు పేర్కొన్నారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఈ ఓటింగ్ పై అవగాన లేక కొన్ని సీట్లు కోల్పోవాల్సి వచ్చిందని ఈసారి అలా జరగకుండా జాగ్రత్తగా చెప్పి ఓటు వేయించాలని కోరడమైనది.. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం టిడిపి నాయకులు,కార్యకర్తలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలపై చర్యలేవి ? - ఎమ్మెల్యే సుగుణమ్మ



కోట్ల విలువ చేసే సర్వే నెంబర్ 254/2, 254/3, 254/4, 254/5, 255/1, 256/1లోని భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు. కక్ష సాధింపు చర్యలో భాగంగా 13వ వార్డు వైసిపి కార్పొరేటర్ ఆంజనేయులు, ఆయన అనుచరులు బాకా మణిలు కబ్జాకు యత్నిస్తున్నారని ఆరోపణ. దళితులను అడ్డం పెట్టుకుని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. 2004 సంవత్సరంలో స్థలాన్ని కొన్నాం. స్థలాన్ని గుణశేఖర్ నాయుడుకు లీజుకు ఇస్తే లీజు దారులను వైసిపి కార్యకర్తలు ఏ ఆధారాలు లేకుండా బెదిరిస్తున్నారని తిరుపతి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

# విదేశీ విద్యకు నిధులు కేటాయించాలి



ఈ రోజు జిల్ల కలెక్టర్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ సెల్ నందు విదేశీ విద్య పదకం సంబంధించి తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో విదేశీ విద్య నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ఖాదర్ బాషా, తెలుగు యువత జిల్లా కార్యదర్శి రఫీ, నగర మైనారిటీ అద్యక్షులు ఏక్బాల్, జిల్ల మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ఉస్మాన్, మైనారిటీ నాయకులు జాఫర్ అమీన్, కరిముల్ల పాల్గొన్నారు



పేదల ఆకలి తీర్చేందుకు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో 26వ రోజు కొనసాగుతున్న అన్న కాంటీన్



## విద్యార్థినికి అభినందన

కమలాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దీక్షిత జాతీయస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. టీడీపీ కార్యాలయంలో తెదెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డి, పుత్తా లక్ష్మి రెడ్డి, ఆమెతో పాటు పీడిని శాలువతో సన్మానించారు.అంతర్జాతీయ స్థాయి పోటీలకు అయ్యే ఖర్చు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి.



## సోమందేపల్లిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

పెనుగొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలో ద్వారకామాయి నగర్ లో ఈరోజు హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బి కే పార్థసారథి ఆదేశాల మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండలం కన్వీనర్ సిద్ధ లింగప్ప మాజీ ఎంపిటిసి కిష్టప్ప మండల ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ క్లస్టర్ ఇంచార్జ్ సూరి అశ్వత్ బూతు కన్వీనర్లు బాబయ్య అమరప్ప అనిల్ శివప్ప రామాంజనేయులు మద్దిలేటి లోకేష్ బద్రీనాథ్ శ్రీకాంత్ నరేష్ సతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



ఈరోజు ఉదయం సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో అంగనవాడి సమస్యలపై టీచర్లు, ఆయాలకు మద్దతుగా ధర్నాలో అంగన్వాడి సమస్యలపై మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



ధర్మవరం రూరల్ మండల తెదేపా నాయకులతో పార్టీ కార్యాలయంలో సమావేశమైన రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్.

చైతన్యరథం
https://www.telugudesam.org/



టిడిపి అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో ముస్లింలపై పెట్టిన అక్రమ కేసులన్నీ కొట్టివేస్తాం. దారిపొడవునా స్థానికులు చెబుతున్న సమస్యలను ఓపిగ్గా వింటూ నేనున్నానన్న భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నా.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తూరు కోర్టు భవనాలు పూర్తి చేస్తాం

## న్యాయవాదులకు హామీ ఇచ్చిన లోకేశ్

## లోకేశ్‌తో కలిసిని అడుగేసిన న్యాయవాదులు



అధికారంలోకి వచ్చిన వెంటనే చిత్తూరు కోర్టు భవనాలు పూర్తి చేస్తామని న్యాయవాదులకు నారాలోకేశ్ హామీ ఇచ్చారు. లోకేశ్ పాదయాత్ర సందర్భంగా చిత్తూరులో న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాయర్లు మాట్లాడుతూ యువ న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధి కోసం చిత్తూరులో లా అకాడమీ ప్రారంభించాలని. న్యాయవాదుల మరణానంతరం కుటుంబాలకు ఇచ్చే భృతిని రూ. 10 లక్షలకు పెంచాలన్నారు. ఆర్థిక భరోసాలేని న్యాయవాదుల కుటుంబసభ్యులకు ఉచిత ఆరోగ్య బీమా కల్పించాలని. న్యాయవాదులకు మార్కెట్ ధరపై ఇళ్లస్థలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రూ. 40.32 కోట్లతో చేపట్టిన చిత్తూరు కోర్టు భవన నిర్మాణాలకు నిధులు వెంటనే విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సమస్యలపై స్పందించిన లోకేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక న్యాయవ్యవస్థపై కక్షగట్టిందని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా న్యాయమూర్తులను అవమానిస్తూ వైసీపీ పెద్దలే పోస్టులు పెట్టి సీబిఐ విచారణను ఎదుర్కొంటున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డికి. ఆయన ప్రభుత్వానికి న్యాయవ్యవస్థపై నమ్మకం లేదని. న్యాయవాదుల సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయించిన రూ.100 కోట్ల నిధులను తక్షణమే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదుల డెత్ క్లెయిమ్‌ను రూ. 10 లక్షలకు పెంచుతామన్నారు. చిత్తూరు కోర్టు భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని. న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

కాగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 11వ రోజు సోమవారం ఉదయం మంగసముద్రంలోని విడిది కేంద్రం నుంచి ప్రారంభమైంది. ఈరోజు చిత్తూరులోకి ప్రవేశించింది.

# యువగళంకు విశేష స్పందన

## బీడి కాలనీ వాసుల సమస్యల తెలుసుకున్న లోకేశ్

## సెల్ఫీల కోసం ఎగబడ్డ యువత

## మేము సైతం అంటూ మదపపల్లి టిడిపి నాయకులు



యువగళం పాదయాత్రకు చిత్తూరు జిల్లాలో విశేష స్పందన కనిపిస్తోంది. యువత లోకేశ్‌తో సెల్ఫీ కోసం ఎగబడ్డారు. ప్రజల తమ సమస్యలను యువనాయకుడితో పంచుకున్నారు. లోకేశ్ వారందరికి ధైర్యం చెబూతూ ముందుకు కదులుతున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా 11వ రోజు సోమవారం చిత్తూరు నగరంలో ఎమ్మెస్సార్ సర్కిల్ స్థానికులతో మాటా మంతి నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలతో సెల్ఫీ దిగారు. ప్రజలుసెల్ఫీకి ఎగబడ్డారు. అమర్నాథ్ రెడ్డితో పాటు కాజూరి బాలాజీ. వసంత్ కుమార్. కటారి హేమలత తదితరులు పాల్గొన్నారు. యువగళం పాదయాత్ర లో పాల్గొన్న మదనపల్లి టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో సోమవారం మదనపల్లి నియోజకవర్గం టీడీపీ నాయకుడు శ్రీరామనేని జయరామ నాయుడు తో పాటు ఆపార్టీ నాయకులు పాలు పంచుకొన్నారు.యువగలం పాదయాత్రలో లోకేష్ తో కలసి నడిచారు. ఈ సందర్భంగా జయరామ నాయుడు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర అశేష జనవాహిని మధ్య సాగుతోందన్నారు. యువత,మహిళలు, రైతులు, కార్మిక, కర్షకులతో పాటు అన్నివర్గాల నుండి పాదయాత్రకు విశేప స్పందనలభిస్తోందన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణతో వైకాపా శ్రేణుల్లో ఆందోళనమొదలైందన్నారు. యువత భవిష్యత్తు, వైకాపా పాలన నుండి రాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు ఈపాదయాత్ర జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా ప్రజల సమస్యలను నేరుగ అడిగి తెలుసుకుంటున్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా చిత్తూరు నగరంలోని మంగసముద్రం నుండి తన పాదయాత్రను సోమవారం ఉదయం 8 గంటల 15నిమిషాలకు ప్రారంభించారు. అనంతరం బీడీ కాలనీకి చేరుకొని కానీ వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గజమాలవేసి బ్రహ్మ రథం పట్టారు. అడుగడుగునా జై చంద్రబాబు జై లోకేష్ అంటూ నినాదాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సంతపేట మీదుగా చిత్తూరు నగరంలోని కోర్ట్ వద్దకు యువ గళం పాదయాత్రను సాగించారు.

## కుమ్మరపల్లిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం



వైసీపీ ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించడంతోపాటు. రైతుకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని. తంబళ్లపల్లి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లి మండలం కుక్క రాజుల పల్లె గ్రామం కుమ్మరపల్లిలో సోమవారం నిర్వహించిన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. నిరుద్యోగంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు శేఖర్ రెడ్డి కృష్ణారెడ్డి. మదన్మోహన్. రామ్మోహన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, గంగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుప్పంలో లోకేష్ పాదయాత్ర విజయవంతం: మునిరత్నం



నారా లోకేష్ పాదయాత్ర కార్యక్రమంపై కుప్పం మండలం పాలారు సమీపంలో సోమవారం సమీక్ష సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు. క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, సర్పంచులు, ఎంపీటీసీలు. మున్సిపల్ కౌన్సిలర్లు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించారు. నారా లోకేష్ కుప్పం నియోజకవర్గంలో జనవరి 27. 28. 29 తేదీలలో యువగళం పాదయాత్ర విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మునిరత్నం కృతజ్ఞతలు తెలియచేశారు. ఇదే స్ఫూర్తితో పని చేసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ టీడీపీ శ్రేణులకు సూచించారు.

## ధాన్యం బస్తాలు మోస్తూ రైతులు వినూత్న నిరసన

ప్రభుత్వం తక్షణమే రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం తలపై ధాన్యం బస్తాలు పెట్టుకుంటూ వినూత్న నిరసన తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన గజపతినగరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో గజపతినగరం, బొండపల్లి మండలాలకు చెందిన రైతులు తలపై బస్తాలు పెట్టుకుంటూ టిడిపి కార్యాలయం నుంచి గజపతినగరం తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నాయుడు మాట్లాడుతూ రెండు మండలాల్లో 17, 600 ఎకరాల్లో వరి సాగు చేయగా 37, 500 క్వింటాల ధాన్యం పండిందన్నారు. అయితే ప్రభుత్వం కేవలం 23 వేల క్వింటాలు మాత్రమే కొనుగోలు చేసిందని. మిగిలిన ధాన్యాన్ని ఎవరు కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు


1942



సచీంద్ర నాథ్ సన్యాల్ వర్ధంతి. ఆయన భారతీయ విప్లవకారుడు, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్ వంటి విప్లవకారులకు ఆయన గురువు.




మంగళవారం, 7 ఫిబ్రవరి 2023




## రైతుల గుండెల్లో మరో దడ

రాష్ట్రంలో వ్యవసాయ పంపు సెట్లకు బిగించిన స్మార్ట్ మీటర్లు రైతులకు చుక్కలు చూపించబోతున్నాయా? ఆదిలో ఎదురవుతున్న సమస్యలను చూస్తుంటే భవిష్యత్తులో మరిన్ని కష్టాలు వస్తుందోనని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాడుకున్న విద్యుత్ కు చెల్లింపుల కోసం కనీస బ్యాలెన్స్ వెయ్యి ఊపాయలు బ్యాలెన్స్ ఉండాలని బ్యాంకులో డిమాండ్ చేస్తున్నాయి. అదే విధంగా వ్యవసాయ విద్యుత్తుకు ఐదు హార్స్ పవర్ ఐఎస్ఐ మార్కుగలిగిన విద్యుత్ మీటర్లను మాత్రమే వాడాలని ఇంధన శాఖ మార్గదర్శకాలు ఉన్నాయి. ప్రస్తుతం రైతులు పది హార్స్ పవర్ మోటర్లు ఎక్కువగా వాడుతున్నారు. అదేవిధంగా అదే విధంగా 200 అడుగుల కంటే ఎక్కువగా తవ్విన పంపు పంపు సెట్ల పై అధిక లోడు విద్యుత్తు పడుతుంది. ఇప్పటిదాకా విద్యుత్ వినియోగంపై లెక్కలు తీయలేదు. ఇప్పుడు లెక్కలు తీస్తే 10 హార్స్ పవర్ వాడకంపై జగన్ సర్కార్ తీసుకునే నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రెండున్నర ఎకరాల మాగాణి. ఐదు ఎకరాలకు మెట్టకు మించని కుటుంబాలకే ఉచిత విద్యుత్ పథకం వర్తిస్తుందని వైసీపీ ప్రభుత్వం పేర్కొన్నది. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకు పెంచినట్టే పెంచి తండాలు ,ఎస్సీ కాలనీలో కాలనీలకు మాత్రమే ఈ పథకాన్ని పరిమితం చేసింది. మైదాన ప్రాంతాల్లోనూ. ఎస్సీ కాలనీలకు అవతల నివసించే ఎస్సీలకు 200 యూనిట్ల ఉచిత పథకం వైసీపీ సర్కార్ అమలు చేయడం లేదు. అదే తరహాలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకం అంటుంటే స్మార్ట్ మీటర్లు బిగించాక రెండున్నర ఎకరాల మాగాణి. ఐదు ఎకరాల మెట్ట భూములను మార్గదర్శకాలను బూజు దులిపి సర్కార్ వెలికితీస్తుందేమోనన్న అనుమానాలు రైతులలో ఉన్నాయి. కేంద్రం నిర్దేశించకపోయినా రాష్ట్రంలో వ్యవసాయం పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించినందుకు విద్యుత్ సంస్థలు సిద్ధమయ్యాయి. వీటిపై ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందు కోసం 18.56 లక్షల మీటర్ల కొనుగోలుకు టెండర్లు పిలిచారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద శ్రీకాకుళం జిల్లాలో స్మార్ట్ మీటర్లు బిగించారు. రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత పథకం 2004 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రభుత్వాలు మారుతున్న రైతులు ఎంత వాడుతున్న లెక్క పెట్టలేదు. వ్యవసాయానికి ఎంతైనా విద్యుత్ ఇస్తామని గత ప్రభుత్వాలు ప్రకటించడమే కాకుండా మాట తప్పకుండ అమలు చేశాయి. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల మాదిరిగానే రైతులకు కష్టాలు మొదలయ్యాయి అని చెప్పాలి. విద్యుత్ వాడడానికి లెక్కాపత్రం ఉండాలని జగన్ ఆదేశించారు. ఇందుకోసం ప్రతి పంపుసెట్టుకు మీటర్ల బిగించాలన్న నిర్ణయానికి వచ్చారు.

## కేంద్ర బడ్జెట్ సానుకూలతను మరుగుపరిచిన అదాని ప్రకంపనలు




చెరుకూరి కుటుంబరావు

స్టాక్ మార్కెట్లో అదానీ గ్రూప్ షేర్ల విలువలు ఒక్కసారిగా పతనం కావడంతో ప్రకంపనలు పుట్టాయి. ఆ ప్రభావంతో కేంద్ర బడ్జెట్ లో కల్పించిన సానుకూల అంశాలు పూర్తిగా మడుగున పడిపోయాయి. అమెరికా ఫెడరల్ బ్యాంక్ ఒక మాదిరిగా పెంచిన వడ్డీరేట్లను కూడా మార్కెట్ విస్మరించింది. ఏది ఏమైనప్పటికీ గత వారాంతంలో సెన్సెక్స్ 1500 పాయింట్లకు పైగా లేదా రెండు శాతానికి ర్యాలీ అయి 60,842 పాయింట్లకి చేరుకుంది. నిఫ్టీ 250 పాయింట్లు లేదా 1.4 పశాతానికి పెరిగి 17,854 పాయింట్ల వద్ద నిలకడగా ఉన్నాయి. విస్తృత పరిధి గల మార్కెట్లు కూడా ఒడిదుడుకులను తట్టుకొని సానుకూలంగానే ముగిశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచిక అర శాతం, స్మాల్ క్యాప్ సూచికలు 1.9% పెరగడం గమనించదగ్గ విషయం. సెక్టార్ల వారీగా చూసుకుంటే బ్యాంకింగ్, ఆర్థిక, సంస్థల రంగంలో మిశ్రమ స్పందన కనిపించింది. మొత్తం మీద పరిస్థితిని గమనిస్తే ఇంధన, లోహ, ఆయిల్, గ్యాస్, ఫార్మా కంపెనీ షేర్లు పెరిగాయి. విదేశీ మదుపరులు ఫిబ్రవరి మొదటి వారాంతానికి 2,200 కోట్ల రూపాయలు విలువైన షేర్లను అమ్మేసుకున్నాయి. ఈ మదుపరులు జనవరిలో 41 వేల కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మిన విషయం తెలిసిందే. అయితే స్వదేశీ మదుపరులు ఫిబ్రవరి నెలలో 4,000 కోట్ల రూపాయలు, జనవరిలో 33 వేల కోట్ల కోట్ల రూపాయలు షేర్లు కొనుగోలు చేయడంతో పరిస్థితి ఆశాజనకంగా మారింది. అమెరికన్ ఫెడరల్ బ్యాంక్ తన వడ్డీ రేట్లు స్తంభింప చేశాక ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, షేర్ల విలువలు పతన భయాలు తగ్గిన తర్వాత మన మార్కెట్లోకి విదేశీ పెట్టుబడిలో మామూలుగా తరలివచ్చే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు. అదానీ గ్రూప్ కంపెనీల షేర్ లకు సంబంధించి 91 లక్షల కోట్ల రూపాయల నష్టం సంభవించిందని భావిస్తున్నారు. దానితో ఏర్పడ్డ గందరగోళ్ల పరిశోధనలో మార్కెట్ ఒడిదుడుకులను చక్కదిండటంలో సెబీ గణనీయమైన పాత్ర పోషించిందని చెప్పాలి. కేంద్ర బడ్జెట్ క్రమశిక్షణ పద్ధతిలో ఆర్థిక ఉద్దీపనలు ప్రకటించి సమతుల్యతను పాటించిందని భావించాలి. రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలు రైల్వేల్లో ప్రభుత్వం పెట్టబడును 33 శాతం పెరిగి పరిస్థితిని మరిన్ని మెరుగు చేసింది. రిటైల్ పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ల పట్ల అంతగా ఆసక్తి చూపటం లేదు. కరోనా వంటి సంక్లిష్ట పరిస్థితుల్లో ఎంతో ఆసక్తి చూపిన వీరు ఇప్పుడు వెనుకంజ వేస్తున్నారు. దానివల్ల మార్కెట్ ప్రాథమికమైన బలాన్ని కోల్పోతున్నట్టు అనుకోవాలి. 2020, 2021 లాక్ డౌన్ల సమయంలో రిటైల్ ఇన్వెస్టర్ల మొగ్గు చూపారు. ఈ పరిస్థితిని గమనిస్తే తాడోపేడో తేల్చుకోవలన్నక మొండివైఖరి వారిలో కనిపించింది.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తున్న మచిలీపట్నం పోలీస్. ప్రభుత్వ భూమిని కాపాడండంటు అడిగిన పాపానికి అక్రమ అరెస్టులా. నేను చేసిన పాపం ఏంటి. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరడం తప్పా? - కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి





## యువగళం జెండాను ఆవిష్కరణ

కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఆదివారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నారా లోకేష్ యువగళం పతాకాన్ని పార్టీ శ్రేణుల మధ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగుతేజం, యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర తలపెట్టి పది రోజులు పూర్తయిందన్నారు. 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద యువగళం జెండాను ఆవిష్కరించామన్నారు.
ఈ జెండా ఎలాగైతే రెపరెపలాడుతుందో అదే విధంగా పాదయాత్ర కూడా కళకళలాడుతూ విజయవంతం కావాలని ఆ భగవంతుడిని కోరారు. ఆయన పాదయాత్ర కావలి నియోజకవర్గానికి ఎప్పుడు వస్తుందా అని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నామన్నారు.

## బోరుగడ్డను నెల్లూరులో పాతరేస్తాం కప్పిర శ్రీనివాసులు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బోరుగడ్డ అనిల్ నెల్లూరుకి ఎప్పుడు వస్తాడో తెలియజేస్తే నెల్లూరులోనే పాతరేస్తామని టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు పేర్కొన్నారు నెల్లూరు నగరంలోని సంతపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కట్టేసి తీసుకుని వెళ్తానని బోరుగడ్డ ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. దమ్ముంటే నెల్లూరుకి రావాలని సవాల్ విసిరారు.

## జగన్ ప్రభుత్వంలో విదేశీ విద్య పెద్ద మిథ్య: మన్నవ మోహనకృష్ణ



గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో విదేశీ విద్య ద్వారా రాష్ట్రంలో వేలాదిమంది విద్యార్థులు లబ్ధి పొందారని, కానీ వైసీపీ ప్రభుత్వ కఠిన నిబంధనల మేర అర్హులైన పేద విద్యార్థులు విదేశీ విద్యకు దూరమౌతున్నరాని నాట్స్ ఎక్స ప్రెసిడెంట్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ అన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం ఏడాదికి వెయ్యి మందికి పైగా విద్యార్థులకు విదేశీ విద్య అందించడం జరిగిందని, కానీ వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో 213 మంది మాత్రమే విదేశీ విద్యను అందించడం సిగ్గుచేటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంత వైసీపీ వెంటే ఉన్నారంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచేస్తున్న వైసీపీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మోహన్ కృష్ణ వ్యాఖ్యానించారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడానికి జగన్ ప్రభుత్వమే కారణం: కూన రవికుమార్



పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడానికి గత ప్రభుత్వమే కారణమని సాక్షి పత్రికలో కథనాలు రాయడం జనాన్ని తప్పుదోవ పట్టించడమేనని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ మండిపడ్డారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...
సాక్షి పత్రికలో అన్నీ అబద్ధాలు వండి వార్చారన్నారు. జగన్ అసమర్థత వల్లనే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. సాక్షి పత్రికలో అన్నీ వక్రీకరిస్తూ.. అసత్యాలు వల్లివేస్తారు. సాక్షి దినపత్రికను వైసీపీ కరపత్రిక అనొచ్చు. అందులోని రాతలు నిసిగ్గుగా, జుగుప్సాకరంగా ఉంటున్నాయన్నారు. పెట్రోల్, డీజల్ ధరలపై అన్నీ అబద్ధాలు రాశారు. సాక్షి ఎడిటర్ భారతీరెడ్డి, రాసిన వారు ఎవరైనా సరే చర్చకు వస్తే వివరించడానికి నేను సిద్ధమన్నారు. జగన్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అసెంబ్లీలో, పాదయాత్ర సమయంలో తన నటనను చూపాడు. జగన్ నటనకు ఆస్కార్ అవార్డు కూడా చిన్నదేమో. నాడు పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు అని మాట్లాడిన జగన్ నేడు చుట్టుపక్కల గల రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా పెట్రోల్, డీజిల్ రూ.5 నుంచి 7 వరకు తక్కువకే లభిస్తోంది. అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ పూర్తిగా రద్దు చేస్తా అని హెూరెత్తించిన జగన్ వాటి ధరలు విపరీతంగా పెంచేశారు. టిడిపి హయాంలో పెట్రోల్ పై వ్యాట్ 31 శాతం ఉంటే వ్యాట్ ను తగ్గించిన ఘనత చంద్రబాబుది. అబద్ధాల రెడ్డి అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటేలా చేశాడు. అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే అచ్చం జగన్ రెడ్డిలా ఉంటుంది. 204 జీవోను గమనిస్తే పెట్రోల్, డీజిల్ ధరలు ఎవరు పెంచారో అర్థమౌతుంది. పెట్రోల్, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీని తగ్గిస్తూ 2022 మేలో నిర్ణయం తీసుకుంది. ఆ సమయంలో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను పెట్రోల్ పై 8రూపాయలు, డీజీల్ పై 6 రూపాయల భారం తగ్గిందన్నారు. రాష్ట్రంలో మాత్రం ఎందుకు తగ్గలేదు? దేశంలోని 23 రాష్ట్రాలు వ్యాట్ ను కూడా తగ్గించాయి. పెట్రోల్, డీజిల్ పై 7 రూపాయలు తగ్గాయి. మొత్తంగా చూస్తే పెట్రోల్ పై 15 రూపాయలు, డీజిల్ పై 13 రూపాయల వరకు ధరలు తగ్గాయి. రాష్ట్రంలో మాత్రం తగ్గలేదు. నేడు కుప్పం వద్ద గల శాంతిపురం మండలానికి కర్ణాటక బార్డర్‌లోని పెట్రోల్ బంక్ లో డీజిల్ ధర ఏపీ లో ఉన్న పెట్రోల్ బంక్‌లోని డీజిల్ ధర కన్నా లీటరుకు 13 రూపాయలు తక్కువగా ఉందన్నారు. కేంద్రం ఎక్సైజ్ డ్యూటీ తగ్గించినా రాష్ట్రం వ్యాట్‌ను తగ్గించేది లేదన్నారు.
జగన్ అవినీతి దాహానికి, అరాచక, అసమర్థ పాలనకి ధరలు ఆకాశాన్నంటున్నాయని విమర్శించారు. పేదవాడు కొని తినలేని పరిస్థితులున్నాయి. మధ్య తరగతి కుటుంబాలు మాడి మసై పోతుంటే జగన్ మాత్రం తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని పబ్జీ గేమ్ ఆడుకుంటున్నారు. రోడ్డు డెవలప్ మెంట్ సెస్ పేరుతో ప్రతి లీటరు పెట్రోల్, డీజిల్ పైన అదనంగా ఒక రూపాయి వసూలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క గుంతను కూడా పూడ్చలేదు. సెస్ లు అధికంగా వేస్తున్నారు. వ్యాట్ ను అధికంగా పెంచారు. పెట్రోల్, డీజిల్ పై పన్నులు పెంచారు. మాకేమీ సంబంధంలేదు, గత ప్రభుత్వం పెంచిందని చెప్పడం విడ్డూరంగా ఉంది. కేంద్రం వల్ల పెరిగాయని కుంటి సాకులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రజలు అమాయకులని అనుకోవద్దు. జగన్ ది మేడిపండు ప్రభుత్వం. జగన్ అసలు స్వరూపం ప్రజానీకానికి అర్థమైంది. దోపిడీ మయం. టీడీపీ అధికారం నుండి దిగేనాటికి పెట్రోల్ 76 రూపాయలు, డీజిల్ 70 రూపాయలు ఉంది. నేడు పెట్రోల్ ధర 111 రూపాయలు, డీజిల్ 87 రూపాయలు ఉంది. పెట్రోల్ డీజిల్ ధరలు ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ఉన్నాయి. వంట గ్యాస్ ధరని విపరీతంగా పెంచారు. వంట గ్యాస్ పై14.5 శాతం ఉన్న వ్యాట్ ని 24.5 శాతానికి పెంచుతూ సెప్టెంబర్ 12, 2020న జీవో తెచ్చారన్నారు. ఒక్క ఛాన్స్, బాదుడే బాదుడు అని అధికారంలోకి వచ్చి జనాలను నిండా ముంచారు. జగన్ పాలనలో ఆర్థిక పరిస్థితి ఛిన్నాభిన్నమైంది. నేడు ప్రజలు కడుపు నిండా తినలేని పరిస్థితులు నెలకొన్నాయి. అధిక ధరలు, పన్నుల వల్ల ప్రజలు అన్నమో రామచంద్ర అనే పరిస్థితికి వచ్చారు. నాడు తియ్యటి మాటలు చెప్పి నేడు గొంతులు కోస్తున్నారు. ఇకమీదట జగన్ అబద్ధాలు ఏమాత్రం చెల్లుబాటు కావు. ధరల బాదుడుపై చర్చకు ఎవరొచ్చినా నేను సిద్ధమన్నారు. బటన్ నొక్కుడు కార్యక్రమంతోపాటు గొంతు నొక్కుడు కార్యక్రమం కూడా చేస్తున్నారు. కుటుంబాల్లో ఆర్థిక ప్రగతి లేకుండా పోయిందని విమర్శించారు. ప్రజల జీవితాలు ఎప్పుడు బాగుపడతాయో అని జనం ఎదురుచూస్తున్నారన్నారు.

# లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు

## జ్యోతుల నవీన్‌కుమార్



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజా సంక్షేమం కోసం తలపెట్టిన యువగళం పాదయాత్ర రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతున్న తీరును చూసి అధికార పార్టీ నాయకుల గుండెల్లో గుబులు కూడా పెరుగుతుందని కాకినాడ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రజలకు మంచి జరగాలని చాలా మంది సంవత్సరాల తరబడి పాదయాత్ర లు చేసిన ప్రజా స్వామ్య బద్దంగానే చేశారన్నారు. అప్పుడు ఉన్న ప్రభుత్వాలు సహకార లు అందించారని కాని ప్రస్తుతం ఉన్న అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతి గురించి ప్రశ్నిస్తే ప్రజల్లో ప్రభుత్వం పై ప్రజాగ్రహం పెరుగుతుందనే ఉద్దేశంతో యువగళం పాదయాత్రను అడ్డుకునేం దుకు ప్రయత్నిస్తున్నారన్నారు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్ర ఆగే ప్రసక్తే లేదన్నారు ఈనెల 14, 15, 16, వ తేదీల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మన జిల్లాలో పర్యటన ఉంటుందని నవీన్ వెల్లడించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

స్వచ్ఛమైన ఇంధనానికి సార్వత్రిక లభ్యత, న్యాయమైన, సరసమైన, సమ్మిళిత ఇంధన పరివర్తనను సాధించడానికి అంతర్జాతీయ సహకారం అవసరం.

- ప్రహ్లాద్ జోషి, కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి



# పట్టువీడని విపక్షం: నడవని పార్లమెంట్

ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీ సమస్యపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఎంపీలు సోమవారం పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. ఈ అంశంపై చర్చ చేపట్టాలని కోరుతూ విపక్ష సభ్యులు పార్లమెంట్‌లో ఆందోళనకు దిగడంతో లోక్‌సభ, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉభయసభలు వాయిదా పడ్డాయి. అదానీ అంశంపై సభలో తమ ఉమ్మడి వ్యూహాన్ని సమన్వయం చేసేందుకు సోమవారం ఉదయం జరిగిన సమావేశాన్ని అనుసరించి వివిధ ప్రతిపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేశాయి. రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్, డీఎంకే, ఎన్‌సీపీ, బీఆర్ఎస్, జేడీయూ, ఎస్పీ, సీపీఎం, సీపీఐ, జేఎంఎం, ఆర్ఎల్‌డీ, ఆర్ఎస్‌పీ, ఆప్, ఐయూఎంఎల్, ఆర్‌జేడీలు పాల్గొన్నాయి. శివసేన, తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు విపక్ష నేతల సమావేశానికి గైర్హాజరు కాగా, పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని గాంధీ విగ్రహం ఎదుట విపక్ష నేతల నిరసనలో మాత్రం పాల్గొన్నాయి. "అదానీ కుంభకోణంపై జెపిసి లేదా సుప్రీంకోర్టు మానిటర్‌తో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నా"మని రాసి ఉన్న బ్యానర్‌ను పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. అదానీ గ్రూప్‌లో




పెట్టుబడి పెట్టిన ఎల్ఐసి, ఎస్‌బిఐల ప్రజాధనాన్ని ఆదా చేయాలని, జెపిసిని డిమాండ్ చేస్తూ పోస్టర్లు, ప్లకార్డులు పట్టుకున్నారు. "మా నోటీసులపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్నాము. మేము వివరణాత్మక చర్చకు సిద్ధంగా ఉన్నాము. ముందుగా అదానీ సమస్యను చేపట్టాలని మేము కోరుకుంటున్నా"మని రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే విలేకరులతో అన్నారు. ప్రతిపక్షం దీనిపై మాట్లాడటానికి సిద్ధంగా ఉందని నొక్కి చెప్పారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలన్నదే విపక్షాల మొదటి డిమాండ్ అని అన్నారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తడం, చర్చించడం ప్రభుత్వానికి ఇష్టం లేదని ఖర్గే పేర్కొన్నారు. "వారు దానిని ఎలాగైనా తప్పించుకోవాలనుకుంటున్నారు. దానిని రికార్డ్ చేయడానికి ఇష్టపడ"రని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభు త్వరంగ ఎల్ఐసీ, ఎస్‌బీఐలు పెట్టుబడులు పెట్టడంతో అదానీ గ్రూప్ షేర్లలో ఇటీవల కుంభకోణం జరగడం సామాన్యుల సొమ్ముతో కూడుకున్న కుంభకోణమని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ సమస్యపై బహిర్గతం చేయాల్సిన అవసరమెంతైనా ఉందని ఖర్గే చెప్పారు. అదానీ సమస్యను లేవనెత్తినందుకు గాను కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ సభను వాయిదా వేయాలని నోటీసు ఇచ్చారు. "ఇతర రొటీన్ వ్యవహారాలను పక్కనపెట్టి ఈ విషయాన్ని చర్చించడానికి సభ ముందుకు రావాలి. ఈ విషయంలో మరింత దర్యాప్తు చేయడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. అలాగే దేశానికి ప్రజాధనం ఎంత నష్టమైందీ బహిర్గతం చేసేలా సభ ప్రధానమంత్రిని ఆదేశించా "లని ఠాగూర్ తన వాయిదా నోటీసులో పేర్కొన్నారు.

# ఇస్లాంలోకి మారిన తల్లి, హిందూ కుమార్తెలు వారసులు కారు: కోర్టు

న్యూఢిల్లీ: మరణించిన తమ తల్లి పదవీ విరమణ ప్రయోజనాలను కోరుతూ ముగ్గురు హిందూ బాలికలు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని అహ్మదాబాద్‌లోని స్థానిక కోర్టు, తిరస్కరించింది.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని స్థానిక కోర్టు, 1981కి ముందు జన్మించిన భారతీయ పౌరులు ఈ పరిహారం కోసం అర్హత పొందవచ్చు, తల్లి ఇస్లాం మతంలోకి మారినందున ఆమె కుమార్తెలు ఇకపై ఎలాంటి ప్రయోజనానికి అర్హులు కాదని కోర్టు పేర్కొంది. మరణించిన ముస్లిం మహిళ కుమారుడిని న్యాయస్థానం చట్టబద్ధమైన వారసుడిగా ప్రకటించి ంది. కుమార్తెలు హిందువు లైనందు వల్ల ఇస్లామిక్ చట్ట ప్రకారం ఎటువంటి ప్రయోజనానికి అర్హులు కారని స్పష్టం చేసింది. 1979లో భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) ఉద్యోగైన రంజన్ త్రిపాఠి తన భర్తను కోల్పోయిందని, అతను మరణించే సమయంలో ఆ మహిళ గర్భవతి. ఇద్దరు కుమార్తెలు న్నారు. మహిళకు కారుణ్య ప్రాతి పదికన ఉద్యోగం ఇవ్వడంతో ఆమె క్లర్క్‌గా పనిచేసింది. కోర్టును ఆశ్రయించిన ముగ్గురు బాలికలను ఆ మహిళ చాలాకాలం పాటు కుటుం బంతో కలిసి ఉండక పోవడంతో వారి తండ్రి కుటుంబికులు పెంచారు. 1990లో ముగ్గురు కుమార్తెలు తమ తల్లిని విడిచిపెట్టారని ఆరోపిస్తూ దావా వేశారు. వారు దావాలో విజయం సాధించారు. ఇస్లాం మతంలోకి మారిన తర్వాత, రంజన్ రెహానా మాలెక్ అనే పేరును తీసుకుని, 1995లో ముస్లిం వ్యక్తిని వివాహం చేసుకుంది. 2009లో ఆమె మరణించడానికి ముందు ఆమెకు ముస్లిం భర్తతో ఒక కుమారు డున్నాడు. ఆమె మరణించిన తర్వాత, ఆమె ముగ్గురు కుమార్తెలు నగరంలో దావా వేశారు. ఆమె ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, బీమా, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఇతర ప్రయోజనాలపై వారి హక్కును కోరుతూ సివిల్ కోర్టు, వారు హెర్ బయోలాజికల్ కుమార్తెలు కాబట్టి తమకే ఆమె ఉద్యోగ ప్రయెజ నాలు చెందుతాయని వారు పేర్కొన్నారు. అయితే చట్టం ప్రకారం, వారసుడు ముస్లిమైతే, ఆమె వారసులు హిందువులు కాకూడదని కోర్టు పేర్కొంది. తమ తల్లి ఇస్లాంలోకి మారడం, కుమార్తెలు హిందువులుగా కొనసాగుతున్నందున కుమార్తెలు వారసత్వానికి అర్హులు కాదని కోర్టు పేర్కొంది.

## ఐదుగురు న్యాయమూర్తుల ప్రమాణం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టుకు చెందిన ఐదుగురు కొత్త న్యాయమూర్తులతో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. సుప్రీంకోర్టు ప్రాంగణంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో జస్టిస్‌లు పంకజ్ మిథాల్, సంజయ్ కరోల్, పీవీ సంజయ్ కుమార్, అహ్సనుద్దీన్ అమానుల్లా, మనోజ్ మిశ్రాలతో ప్రమాణం చేయించారు. ఐదుగురు న్యాయమూర్తుల నియామకంతో అత్యున్నత న్యాయస్థానంలో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరుకుంది. పూర్తి బలం కంటే ఇద్దరు తక్కువగా ఉన్నారు. 2022 డిసెంబర్ 13న సుప్రీంకోర్టు కొలీజియం వారి పేర్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కోసం సిఫార్సు చేసింది. న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కరోల్, పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కుమార్, పాట్నా హైకోర్టుకు జస్టిస్ అమానుల్లా నియమితులైనట్లు శనివారం న్యాయ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.

## 200 చైనా యాప్‌లు నిషేదం

చైనీస్ లింక్‌లతో 200కి పైగా బెట్టింగ్, లెండింగ్ యాప్‌లపై కేంద్రం నిషేధం విధించింది. ఈ యా ప్‌లు భార తదేశ సార్వభౌమాధికారం, సమ గ్రతకు విఘాతం కలిగించే అంశాలను కలిగి ఉన్నందున ఐటీ చట్టం సెక్షన్ 69ని అనుసరించి ఈ చర్య తీసుకున్నారు 'అత్యవసర' ప్రాతిపదికన చైనా లింక్‌లతో 138 బెట్టింగ్ యాప్‌లు, 94 లోన్ లెండింగ్ యాప్‌లు నిషేధం, బ్లాక్ చేయా లని కేంద్రం నిర్ణయించింది. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఈఐఓఓ-మైటీ) హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) సిఫార్సుల ఆధారంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

## క్లీన్ ఎనర్జీ సాధనకు ప్రపంచ సహకారం అవసరం: కేంద్ర మంత్రి

స్వచ్ఛమైన ఇంధనానికి సార్వత్రిక ప్రాప్యత, న్యాయమైన, సరసమైన, సమ్మిళిత ఇంధన పరివర్తనను సాధించడానికి అంతర్జాతీయ సహకారం అవసరమని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు పరిశోధన, అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీల విస్తరణలో పెట్టుబడి కోసం అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరానికి మద్దతివ్వాలని, అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలు విస్తృతంగా స్వీకరించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంస్థలను నిర్మించడంలో సహాయపడాలని ఆయన కోరారు. జి 20 ఇండియా ప్రెసిడెన్సీ ఆధ్వర్యంలో ఆదివారం బెంగళూరులో జరిగిన మొదటి ఎనర్జీ ట్రాన్సిషన్స్ వర్కింగ్ గ్రూప్ (ఈటీడబ్ల్యుజీ-1) సమావేశంలో మంత్రి ప్రత్యేక ప్రసంగం చేశారు.

## సమాధాన్ యాత్రలో నితీశ్‌కు నిరసన సెగ

బిహార్‌లోని కతిహార్ జిల్లాలో ఆదివారం ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన కొనసాగుతున్న సమాధాన్ యాత్రలో ప్రజల డిమాండ్లను వినేందుకు ఇష్టపడ లేదని ఆరోపిస్తూ నిరసనలు దహనకాండ జరిగింది. రోడ్డుకు ఇరువైపులా గుమిగూడిన పెద్ద సంఖ్యలో ప్రజలను కలవడానికి నితీశ్ మోటర్‌కేడ్ ఆగకుండా వేగంగా వెళ్లడంతో కోఢా బ్లాక్‌లోని జాతీయ రహదారి 81 వెంబడి నిరసనకారులు రోడ్డును అడ్డుకునేందుకు నితీశ్‌కు చెందిన జనతా దళ్ యునైటెడ్ (జెడియు) పోస్టర్లు, జెండాలు చింపివేసి, టైర్లను తగుల బెట్టారు. వారు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి సమస్యలు, డిమాండ్లు వినే తీరిక లేనప్పుడు సమా ధాన యాత్ర లేదా పరిష్కార యాత్ర అని ఎందుకు పిలుస్తున్నారని ప్రశ్నించారు. నిరసన కొనసాగుతుండగా కతిహార్‌లోని బలరాంపూర్ నియోజకవర్గానికి ప్రాతి నిధ్యం వహి స్తున్న సీపీఐ-ఎంఎల్ ఎమ్మెల్యే మెహబూబ్ ఆలంను ప్రజలు అడ్డుకున్నారు. కొంతసేపు అక్కడే ఆగి డిమాండ్లను వినాల్సి వచ్చింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

## ప్రపంచం

రణరంగంలో తమను ఓడించాలనే అమెరికా, జర్మనీలకు ఒక విషయం అర్థం కావడం లేదు. ఆధునిక యుగంలో మా దేశాన్ని ఎదుర్కోవడం సులువు కాదు.

– రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్



### భూకంప విలయం

# 2300 మందికి పైగా మృతి



టర్కీలో 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి 2300 మందికి పైగా మరణించారు.

దక్షిణ టర్కీ, ఉత్తర సిరియాను సోమవారం తెల్లవారుజామున తీవ్ర భూకంపం కుదిపేసింది. ఫలితంగా పలు భవనాలు ధ్వంసమయ్యాయి. సోమవారం టర్కీని తాకిన రెండు బ్యాక్-టు-బ్యాక్ భూకంపాల నుంచి సోషల్ మీడియాలో వీడియోలు విస్తృతమైన నష్టాన్ని చూపించాయి. కడపటి వార్తలు అందేసరికి 1600మందికి పైగా మరణించారు. సిరియా సరిహద్దుకు సమీపంలోని కీలక పారిశ్రామిక కేంద్రమైన గాజియాంటెప్ నగరానికి సమీపంలో 7.8 తీవ్రతతో భూకంపం సంభవించిందని అమెరికా జియోలాజికల్ సర్వీస్ తెలిపింది. ఇది ప్రపంచంలోని అత్యంత ఘోర భూకంప జోన్లలో ఒకటి. ఉస్మానియే ప్రావిన్స్‌లో ఐదుగురు మరణించారని.

సాన్‌లియుర్‌ఫాక్స్ ప్రావిన్స్‌లో 10 మంది మరణించారని స్థానిక అధికారులు తెలిపారు.

53 మంది మరణించినట్లు టుకే రాష్ట్ర మీడియా నివేదించింది. మలత్య ప్రావిన్స్‌లో 23, సాన్లియుర్ఫాలో 17, దియార్‌బాకిర్‌లో ఆరు, ఉస్మానియేలో మరో ఐదుగురు. మరణించారని తెలిపింది టర్కీ అధికారులు అంతర్జాతీయ సహాయం కోసం పిలుపునిచ్చే "స్థాయి నాలుగు అలారాలు ప్రకటించారు. రెస్క్యూ సిబ్బంది శిథిలాలు తొలగించడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉంది. భూకంప బాధిత కుటుంబాలకు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ ట్విట్టర్‌లో సానుభూతి ప్రకటించారు. టర్కీ డిజాస్టర్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ సమీపంలోని కహ్రామన్‌మరాస్‌లో 7.4 తీవ్రతతో భూకంపం నమోదైంది. ఈ ప్రకంపనల ప్రభావం లెబనాన్, సిరియా, సైప్రస్ వరకు కూడా ఉండవచ్చని భావిస్తున్నారు. సెంట్రల్ సిటీ హమాలో కొన్ని భవనాలు కూలిపోయాయని సిరియా ప్రభుత్వ మీడియా తెలిపింది. డమాస్కస్‌లో కూడా ప్రకంపనలు వచ్చాయి. సిరియా జాతీయ భూకంప కేంద్రం అధిపతి రేద్ అహ్మద్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ, ఇంత పెద్ద భూకంపం గతంలో సంభవించలేదని చెప్పారు. వాయువ్య సిరియాలోని తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న ప్రాంతాల్లో కూడా భవనాలు కూలిపోయాయని, పరిస్థితి దారుణంగా ఉందని పేర్కొంది.

## ముషారఫ్ మరణంతో ట్విట్టర్ ప్రొఫైల్ మార్చిన బిలావల్

ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు జనరల్ పర్వేజ్ ముషారఫ్ మరణం తెలిసిన వెంటనే ఆ దేశ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ ఆదివారం తన ట్విట్టర్ ప్రొఫైల్ చిత్రాన్ని మార్చారు. తన తల్లి బెనజీర్ భుట్టో, దివంగత నవాబ్ అక్బర్ బుగ్తీ ఫొటోలతో ట్విట్టర్‌ను మార్చారు. ఒకప్పుడు బెనజీర్ భుట్టో నేతృత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీకి ఛైర్మన్‌గా ఉన్న బిలావల్, "తు జిందా రహేగీ బేనజీర్" (నువ్వు బతుకున్నావు బెనజీర్) అనే శీర్షికతో తన తల్లికి సంబంధించిన నాలుగు చిత్రాలు కూడా పోస్ట్ చేశారు. కాగా ముషారఫ్ మరణం పట్ల పాక్ విదేశాంగ శాఖ నుంచి సంతాప సందేశం వెలువడలేదు.

## కశ్మీరీలకు సంపూర్ణ మద్దతు: పాకిస్థాన్ ప్రధాని షరీఫ్



ఇస్లామాబాద్ : ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రకారం కశ్మీరీ ప్రజలు స్వయం నిర్ణయాధికారం పొందేవరకు వారికి దౌత్య రాజకీయ, నైతిక మద్దతును పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పునరుద్ఘాటించారు. ముజఫరాబాద్‌లో జరిగిన పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో షరీఫ్ మాట్లాడుతూ, సంబంధిత సక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాల ప్రకారం జమ్మూ కశ్మీర్ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడంపై పాకిస్థాన్ ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. తూర్పు తైమూర్, డార్ఫర్, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు జాతి ప్రాతిపదికన స్వాతంత్ర్యం లభించిందని, కశ్మీర్, పాలస్తీనాలో స్వాతంత్ర్యం లేదని ఆయన అన్నారు.

## జెలెన్స్కీ ప్రాణాలకు పుతిన్ అభయం: ఇజ్రాయెల్ మాజీ ప్రధాని

టెల్ అవీవ్, ఇజ్రాయెల్:

రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పట్టుబడినా అతని ప్రాణాలు తీయనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హామీ ఇచ్చారని ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నఫ్తాలి బెన్నెట్ తెలిపారు. ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ప్రారంభంలో కొంతకాలం మధ్యవర్తిగా ఆయన పనిచేశారు. మాజీ ప్రధాన మంత్రి నఫ్తాలి బెన్నెట్ యుద్ధం ప్రారంభమైన మొదటి వారాల్లో మధ్యవర్తిగా ఉన్నారు. గత మార్చిలో మాస్కోకు ఒక స్నాప్ ట్రిప్‌లో యుద్ధ సమయంలో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలిసిన కొద్దిమంది పాశ్చాత్య నాయకుల్లో ఆయన ఒకరు. బెన్నెట్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు నేటివరకు కొనసాగుతున్న రక్తపాతాన్ని అంతం చేయడానికి పెద్దగా పనిచేయలేదని కనిపిస్తున్నప్పటికీ, శనివారం చివర్లో ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూలో ఆయనీ విషయం తెలిపారు.

ఐదు గంటల ఇంటర్వ్యూలో, అనేక ఇతర విషయాలపై సాగింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీని చంపాలనుకుంటున్నారా అని తాను పుతిన్‌ను అడిగానని బెన్నెట్ చెప్పారు. తనకా ఉద్దేశం ఎంతమాత్రం లేదని పుతిన్ జవాబిచ్చారని తెలిపారు. పుతిన్ ప్రతిజ్ఞ గురించి తెలియజేయడానికి తాను జెలెన్స్కీని పిలిచానని బెన్నెట్ చెప్పారు. ఇదే అంశంపై మీకెలా తెలుసని జెలెన్స్కీ తనను అడిగారని, అప్పుడు తాను కచ్చితంగా నూటికి నూరు శాతం చంపే ఉద్దేశం లేదని చెప్పానని తెలిపారు. బెన్నెట్ వ్యాఖ్యలకు ప్రతిస్పందిస్తూ, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి డిమిట్రో కులేబా ఆదివారం ట్విట్టర్‌లో ఇలా రాశారు:

"మోసపోకండి: అతను అబద్ధాలకోరు. అతను ఏదైనా చేయనని వాగ్దానం చేసిన ప్రతిసారీ, అది ఖచ్చితంగా అతని ప్రణాళికలో భాగంగానే భావించా'అని అన్నారు.

## నా పతనం వెనుక విదేశీ హస్తం: బ్రిటిష్ మాజీ పీఎం ట్రస్

తన ప్రభుత్వం పతనం వెనుక విదేశీ హస్తం ఉందని బ్రిటిష్ మాజీ ప్రధాని లిజ్ ట్రస్ ఆరోపించారు. తన హయాంలో తాను అనుసరించిన విధానాలను ఆమె సమర్థించుకున్నారు. తన పతనానికి బ్రిటిష్, అంతర్జాతీయ సంస్థలే కారణమని ఆమె నిందించారు. గత యేడాది సెప్టెంబరు 23 నాటి 'మినీ బడ్జెట్' తర్వాత లిజ్ ట్రస్ ప్రభుత్వం పడిపోయింది. ఇందులో పన్ను తగ్గింపులు, నిధులు లేని ఖర్చులున్నాయి. ఫలితంగా ఆమె 2022 అక్టోబర్‌లో బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజులకే రాజీనామా చేయవలసి వచ్చింది. బ్రిటీష్, అంతర్జాతీయ సంస్థల ఆర్థిక సనాతనధర్మానికి వ్యతిరేకంగా ఆమె విస్తృత ప్రచారాన్ని ప్రారంభించారు.

## మెల్‌బోర్న్‌లోని బౌద్ధాలయంలో అగ్నిప్రమాదం



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగరంలో ఒక బౌద్ధ దేవాలయం అగ్నిప్రమాదంలో విస్తృతంగా ధ్వంసమైంది. దాదాపు 80 మంది అగ్నిమాపక సిబ్బంది బ్రైట్ మూన్ బౌద్ధ దేవాలయంలో మంటలు అదుపు చేసేందుకు రెండు గంటల పాటు శ్రమించి ఆదివారం అర్ధరాత్రి అదుపులోకి తెచ్చారు. అనేక కిలోమీటర్ల (మైళ్లు) వరకు మంటలు వ్యాపించాయి. అయితే ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు.

అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని అసిస్టెంట్ చీఫ్ ఫైర్ ఆఫీసర్ పాల్ ఫోస్టర్ తెలిపారు. దాదాపు 30 మంది నివాసితులను ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయించారు..

## బోటు బోల్తా: 9మంది గల్లంతు

దక్షిణ కొరియాలో ఫిషింగ్ బోటు బోల్తా పడి తొమ్మిది మంది గల్లంతయ్యారు. ఆదివారం మధ్యాహ్నం 30కి పైగా తీర రక్షక నౌకలు, కనీసం ఎనిమిది కోస్ట్ గార్డ్, సైనిక విమానాలు ఆ ప్రాంతాన్ని శోధిస్తున్నాయి. దేశ నైరుతి ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. సినాన్ సముద్ర కౌంటీలోని డేజిచ ద్వీపం సమీపంలో శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ముగ్గురిని సిబ్బందిని వాణిజ్య నౌక ద్వారా రక్షించినట్లు నైరుతి ఓడరేవు నగరమైన మోక్పో నుంచి కోస్ట్ గార్డ్ తెలిపారు.

ఆరోగ్యం

చైతన్యరథం

https://www.telugudesam.org/

జలుబు చేసినప్పుడు ఆవిరిపట్టడం వల్ల చాలా ఉపశమనం కలుగుతుంది. ఆవిరి పట్టేటప్పుడు వేడినీటిలో కాస్తా పసుపు, బామ్‌వేసి ఆవిరిపడితే జలుబు త్వరగా తగ్గుతుంది.



# రేగు పండు.. పోషకాలు మెండు

చలికాలం చివర్లో లభించే రేగు పండ్లు.. కొంచెం ఒగరు, మరికొంచెం తీపి, ఇంకొంచెం పులుపుతో ఎన్నో పోషకాలు అందిస్తాయి. రేగు పండ్లలో విటమిన్ ఏ, సీ, బీ1, బీ2, బీ3, బీ9 తో పాటు పొటాషియం, జింక్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్పరస్, సోడియం వంటివి పెద్ద మొత్తంలో ఉండి మనకు రోగనిరోధక శక్తిని అందిస్తాయి. రేగు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సాయపడతాయి. వీటిని తినడం వల్ల కాలేయం పనితీరు కూడా మెరుగవుతుంది. రేగు పండ్లలో ఫైటో కెమికల్స్ వివిధ రకాల పోషకాలు ఉంటాయి. చలి రోజుల్లో రేగు పండ్లను తినడం ద్వారా జీర్ణక్రియకు బాధ్యత వహించే ఎంజైమ్‌లు సరిగ్గా పనిచేస్తాయి. మలబద్ధకాన్ని దూరం చేసే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. వీటిలో ఉండే కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్ ఎముకలను బలంగా చేయడం సాయపడతాయి. మెగ్నీషియం అధికంగా ఉండి యాంటీ డిప్రెసెంట్ మెడిసిన్‌గా పనిచేస్తుంది. రేగు పండ్లను ఈ సీజన్‌లో ఎక్కువగా తినడం వల్ల ఆందోళనను కూడా దూరం చేసుకోవచ్చు. వీటిలో ఉండే అమైనో యాసిడ్స్ మనల్ని ఒత్తిడికి దూరంగా ఉంచుతాయి. వీటిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాల వల్ల రక్తాన్ని కూడా శుద్ధి చేస్తుంది. రేగు పండ్లలో విటమిన్ సీ నారింజ పండ్లలో కంటే ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల రేగు పండులో 69 మి.గ్రా విటమిన్ సీ లభిస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి మెరుపునిస్తాయి. ముఖం మీద మొటిమలు, కళ్ల కింద నల్లగా చారలను తొలగించుకునేందుకు గొప్పగా ఉపయోగపడతాయి. రోజుకు 8-10 రేగు పండ్లను తినడం ద్వారా డాండ్రఫ్‌ను దూరం చేసుకోవచ్చునని, జుట్టును మందంగా తయారయ్యేలా చేసుకోవచ్చునని నిపుణులు సెలవిస్తున్నారు. చలికాలంలో ఎక్కువగా జబ్బులకు గురయ్యే పిల్లలకు ఈ పండ్లను తినిపించడం ద్వారా ఆరోగ్యవంతులుగా చేయవచ్చు.



## ఆరోగ్య చిట్కాలు

**1** రేగు పండ్లలో యాంటీఆక్సిడెండ్స్, ఫైటోకెమికల్స్, పోలీశాచరైడ్స్, ఫ్లేవనాయిడ్స్ సాపోనిన్స్ ఉన్నాయి. ఇవి నరాలను శాంతపరిచి మనం నిద్రపోయేలా చేస్తాయి.



**2** గుడ్డులోని తెల్లసొన, చెంచాడు పంచదార, మొక్కజొన్న పిండి కలిపి ముఖంపై రాసుకుని ఆరనివ్వాలి. తర్వాత మెల్లగా తీసివేస్తే మాస్క్తో పాటు అవాంఛిత రోమాలు కూడా తొలగిపోతాయి.



**3** టమాటా, నిమ్మరసంతో ముఖానికి ప్యాక్ వేసుకుంటే చర్మంపై జిడ్డు పూర్తిగా వదిలిపోతుంది. అంతేకాదు ముఖంపై ఉన్న నల్లమచ్చలు కూడా తగ్గిపోతాయి. ముఖంపై ర్యాషెస్ లేదా మొటిమలు ఉంటే మాత్రం నిమ్మరసాన్ని ఉపయోగించవద్దు.

## హెల్ప్ డెస్క్

### ఫైబర్ ఫుడ్‌తో కీళ్ల నొప్పులకు చెక్



ఫైబర్ ఎక్కువగా ఉండే తాజా ఆకుకూరలు, కూరగాయలు, ఆపిల్, గింజలు, ఓట్స్, లాంటి ఆహారాన్ని తీసుకోకపోవటం వల్ల మోకాళ్ల నొప్పులు వస్తాయి. టఫ్స్ యూనివర్శిటీ ఇన్ బోస్టన్ వారు తాజాగా ఓ సర్వే చేశారు. యాభై ఏళ్లు పైబడిన 4,796 మందిపై పరిశోధన చేశారు. వీరిలో స్త్రీ పురుషులిద్దరూ ఉన్నారు. ఫైబర్ కంటెంట్ తక్కువగా తీసుకున్నవారిలో కీళ్లనొప్పులతో బాధపడుతున్నారని తేలింది. మొత్తానికి యాభై ఏళ్లకు పైబడిన మహిళలు ప్రతిరోజూ 22.4 గ్రాములు ఫైబర్‌ని తీసుకోవాలి. పురుషులైతే 28 గ్రాములు తీసుకోవాలని ఆ పరిశోధకులు చెబుతున్నారు.

## బాలింతలకు పోషకాహారం తప్పనిసరి



గర్భిణీగా ఉన్నప్పుడు పోషకాహారం తీసుకునే మహిళలు ప్రసవానంతరం పాపాయి సంరక్షణలో పడి, తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. ఇంకొందరైతే, డైటింగ్ పేరుతో ప్రయోగాలు మొదలు పెడతారు. కానీ అప్పుడూ పోషకాహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. బాలింతలకు మాంసకృత్తులూ, విటమిన్లూ, ఖనిజాలు అవసరం. ఇవి సమానంగా అందితే తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారు. ఆహారంలో ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలుండే సాల్మన్, ట్యూనా చేపలు, చికెన్, బీన్స్, చిక్కుడు జాతి గింజలు తీసుకోవాలి. ఎలాగే ఇనుము, కాల్షియం, పీచు, సంక్లిష్ట పిండి పదార్థాలు అందేలా చూసుకోవాలి. పాపాయికి పాలు పడుతున్నప్పుడు తల్లికి విటమిన్ 'సి' తప్పనిసరి. నారింజ, నిమ్మ, బత్తాయి వంటి నిమ్మజాతి పండ్లు తీసుకోవాలి. గుడ్డు పచ్చసొనలో 'డి' విటమిన్ ఉంటుంది. భోజనంలో దీనిని తీసుకుంటే 'డి' విటమిన్లో పాటూ శరీరానికి కావాల్సిన మాంసకృత్తులు కూడా అందుతాయి.



# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'ఆదిపురుష్' సినిమాలో నటిస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది. ఈ సినిమాలో సీత పాత్ర నాకెంతో నచ్చింది. 'ఆదిపురుష్' కేవలం సినిమా మాత్రమే కాదు. ఒక విజువల్ వండర్.'

\- కృతి సనన్





**13**

'ఆర్ఆర్ఆర్' ఆస్కార్ అవార్డు సొంతం చేసుకుంటుందో లేదో తెలియాలంటే మార్చి 13 వరకు వేచి చూడాల్సిందే.



## 'నన్ను ఒంటరిని చేయాలని చూస్తున్నారు'

కంగనా తనపై ఎవరో నిఘా పెట్టారంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. "నేను ఎక్కడకు వెళ్లానో తెలుసుకుంటున్నారు. వీధుల్లో మాత్రమే కాదు.. ఆఖరికి నా ఇంటి వద్ద కూడా నాపై నిఘా పెట్టారు. నా కారు పార్కింగ్‌లో. నా మేడ మీద ఇలా ప్రతి చోట నన్ను గమనిస్తున్నారు. నేను ఉదయం 6 గంటలకు బయటకు వెళితే అక్కడకు వచ్చి ఫొటోస్ తీస్తున్నారు. నా షెడ్యూల్ ఎలా తెలుసుకోగలుగుతున్నారు? నా వాట్సాప్ డేటా. వృత్తి పరమైన ఒప్పందాలు. నా వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివరాలు అన్నీ లీక్ అవుతున్నాయని నేను కచ్చితంగా నమ్ముతున్నాను. ఆ హీరో తన భార్యను నిర్మాతగా మారాలని, నేను తీసినట్లు లేడీ ఓరియంటెడ్ సినిమాలు తీయాలని బలవంత పెడుతున్నాడు. నా వద్ద పనిచేసిన సిబ్బంది మొత్తాన్ని వాళ్లు నియమించుకున్నారు. నన్ను ఒంటరిని చేసి, మానసికంగా ఒత్తిడికి గురిచెయ్యాలని భావిస్తున్నారు." అని రాసింది.



## నర్సుల వివాదంపై క్లారిటీ ఇచ్చిన నందమూరి బాలకృష్ణ

నర్సుల వివాదంపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ బాలకృష్ణ క్లారిటీ ఇచ్చారు. "అందరికీ నమస్కారం, నర్సులను కించపరిచానంటూ కొందరు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నా. నా మాటలను కావాలనే వక్రీకరించారు. రోగులకు సేవలందించే నా సోదరీమణులంటే నాకెంతో గౌరవం. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో నర్సుల సేవలను ప్రత్యక్షంగా చూశాను. నర్సులు పగలనక, రాత్రనక నిద్రాహారాలు మానేసి కరోనా రోగులకు ఎంతగానో సేవలందించారు. అటువంటి నర్సులను మనం మెచ్చుకొని తీరాలి. నిజంగా నా మాటలు మీ మనోభావాలు దెబ్బతీస్తే పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నాను" అని ఆయన అధికారిక సోషల్‌మీడియాలో నర్సుల వివాదంపై స్పందిస్తూ సుదీర్ఘ నోట్ పోస్ట్ చేశారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 9 నుంచి జరగనుంది.



## మా దృష్టంతా పాకిస్థాన్‌తో పోరుపైనే..

డబ్ల్యూపీఎల్ వేలం దగ్గర్లోనే ఉన్నా.. తమ దృష్టంతా టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌తో పోరుపైనే అని భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తెలిపింది. అండర్-19 ప్రపంచకప్ విజయం తమలో స్ఫూర్తి రగిలించిందని చెప్పింది. ఈనెల 12న పాక్‌తో మ్యాచ్‌తో టీ20 ప్రపంచకప్‌లో భారత్ తన పోరాటాన్ని ప్రారంభించనుండగా.. మరుసటి రోజే ముంబయిలో డబ్ల్యూపీఎల్ వేలం జరగనుంది. "వేలం కంటే ముందు మాకు ముఖ్యమైన మ్యాచ్ ఉంది. ఆ మ్యాచ్‌పైనే మేం దృష్టిసారించబోతున్నాం. అన్నిటికంటే ప్రపంచకప్పే ముఖ్యమైనది." అని హర్మన్ పేర్కొంది.

### నేటి మ్యాచ్‌లు

జింబాంబ్వే x వెస్టిండీస్
(మ.1.30 నుంచి)

# భారత్-ఆస్ట్రేలియా తొలి టెస్ట్.. వికెట్ కీపర్‌గా తెలుగు కుర్రాడు?

తెలుగు కుర్రాడు కేఎస్ భరత్ టెస్ట్ అరంగేట్రం ఖాయమైనట్లే కనిపిస్తోంది. రిషభ్ పంత్ గైర్హాజరీలో ఆసీస్‌తో టెస్ట్ సిరీస్‌కు భరత్ కు అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ కూడా అతనివైపు చూస్తున్నట్లు సమాచారం. గత ఒకటిన్నర సంవత్సరాలుగా తెలుగు క్రికెటర్ కేఎస్ భరత్ టెస్టు జట్టులో ఉంటున్నాడు. అయితే అతనికి తుది జట్టులో మాత్రం స్థానం దక్కడంలేదు. ఇప్పుడు ప్రమాదం కారణంగా రెగ్యులర్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ బోర్డర్- గావస్కర్ సిరీస్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో కేఎస్ భరత్‌కు చోటు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో ఇద్దరు కీపర్లు ఉన్నప్పటికీ మొదటి ప్రాధాన్యం భరత్‌కే అన్నట్లు సమాచారం. రాహుల్ పరిమిత ఓవర్ల ఫార్మాట్లో కీపింగ్ చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు టెస్ట్ క్రికెట్‌లో పూర్తిస్థాయి కీపర్‌గా బాధ్యతలు నిర్వహించలేదు. ఇక మరో స్పెషలిస్ట్ కీపర్ ఇషాన్ ఇప్పుడిప్పుడే అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. అప్పుడే అతనికి టెస్ట్ కీపింగ్ బాధ్యతలు వచ్చేలా లేవు. ఈ క్రమంలో భరత్ వైపే జట్టు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. భరత్‌కు దేశవాళీ క్రికెట్‌లో మంచి రికార్డు ఉంది. అలాగే ఐపీఎల్‌లోనూ మంచి గణాంకాలు నమోదు చేశాడు. 'గతేడాది కాలంగా కేఎల్ రాహుల్ గాయాల బారిన పడ్డాడు. టెస్టుల్లో కీపింగ్ చేయడం అతనికి సరైనది కాదు. సుదీర్ఘ ఫార్మాట్‌కు స్పెషలిస్ట్ వికెట్ కీపర్లు అవసరం. భారత జట్టులో ప్రస్తుతం కేఎస్ భరత్, ఇషాన్ కిషన్ రూపంలో ఇద్దరు కీపర్లు ఉన్నారు. అయితే ఎవరిని ఎంచుకోవాలో టీమ్ మేనేజ్ మెంట్ నిర్ణయం తీసుకుంటుంది.' అని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు అన్నారు.



చైతన్యరథం



తెలంగాణాలో టీడీపీ శ్రేణులు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి. ఎన్టీఆర్ స్ఫూర్తిని, చంద్రబాబు ఆశయాలను గడపగడపకు చేర్చాలి. అందరి సమిష్టి కృషితో పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తాం.

- కంభంపాటి రామ్మోహనరావు, టీటీడీపీ సమన్వయకర్త

LISTEN WATCH

# అంకెల గారడీ... ప్రజలకు బురిడి



### తెలంగాణ బడ్జెట్‌పై టీటీడీపీ అధ్యక్షుడు కాసాని విమర్శ

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను ఈ బడ్జెట్‌లోనూ పూర్తిస్థాయిలో నెరవేర్చకపోవడం ప్రజలను మళ్ళీ మోసం చేయడమేనని. బడ్జెట్‌లో కేటాయింపులకు ఆచరణలో 50శాతం నిధులు కూడా ఖర్చు కావటం లేదని, బడ్జెట్ కోసం ఆశగా ఎదురుచూస్తోన్న అన్నివర్గాలకు ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మొండిచేయి చూపించిందని టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ విమర్శించారు. తెలంగాణ బడ్జెట్‌పై సోమవారం కాసాని మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వంచించేలా బడ్జెట్‌లో భారీగా నిధుల కేటాయింపులు చేస్తూ ఆచరణలో వాటిని ఖర్చు పెట్టడం లేదని చెప్పారు. 52 శాతమున్న బీసీలకు బడ్జెట్ లో కేవలం 2 శాతం నిధులు కేటాయించటం గర్హనీయమన్నారు. రైతాంగానికి రుణమాఫీ నాలుగేళ్లు అతిగతి లేదు ఈసారైనా రైతులకు రుణమాఫీ చేస్తారా? లేదా? స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చెశారు. నామమాత్రపు నిధుల కేటాయింపులతో కీలకమైన విద్య వైద్యరంగాలను మరింత నిర్వీర్యపర్చారన్నారు. కేంద్రం గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధులను కూడా దారి మళ్లిస్తూ గ్రామ పంచాయతీలను అప్పులపాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేరుగా నిధులిస్తామని చెప్పటం దారుణమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు , ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఫస్టు తారీఖు జీతాలు ఇవ్వకుండా వారి సమస్యల తక్షణ పరిష్కారం దిశగా బడ్జెట్‌లో చర్యలు లేవన్నారు. మన ఊరు మన బడి కేవలం దాతలకు పరిమితము చేయకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చెశారు. తాలూకా, జిల్లా ఆసుపత్రులలో మందులు కూడా అందడంలేదు. వీటిని మెరుగైన వసతులతో ఆధునికరించి అన్నిచోట్లా అన్నిరకాల మందులు అందుబాటులో ఉండేలా నిధులు కేటాయించకపోవడం పేద, మధ్యతరగతి ప్రజలకు ఆశనిపాతమన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఊరూరా వైన్సులను, బెల్టుషాపులను ఇబ్బడిముబ్బడిగా పెంచి ప్రజల జేబులు ఖాళీచేస్తూ ప్రభుత్వం లిక్కర్ ఆదాయం పెంచుకుంటోందని విమర్శించారు. మొత్తం మీద ఈ బడ్జెట్ చెప్పేవి గొప్పలు. చేసేది శూన్యం అన్నట్టుగా ఉందని చెప్పారు.

## టీడీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం

ఖమ్మం నగరంలోని టీడీపీ కార్యకర్త గీత వేణు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, సోమవారం వేణును పరామర్శించారు. వేణు ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో జి సీతయ్య, పి వెంకన్న, బి కనకయ్య, టి జయరాం, ఎస్.రాములు, కుసుమ రాము, తదితరులున్నారు.

## కాసానికి టీడీ జనార్దన్, శ్రీశైలం గౌడ్‌ల పరామర్శ





ఇటీవల మృతి చెందిన టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తల్లి కాసాని కౌసల్యకు ఏపీ టీడీపీ ఎమ్మెల్సీ టీడి జనార్దన్, బీజేపీ నేత కూన శ్రీశైలం గౌడ్‌లు సోమవారం నివాళులర్పించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బాచుపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ ఇంటికి వెళ్ళి వారిరువురూ కాసాని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, బియ్యని సురేష్, అజ్మీరా రాజు నాయక్, చినంగి వెంకటేష్ ముదిరాజ్, టీజీకే మూర్తి, తదితరులు పాల్గొన్నారు.




## బిసి సబ్ ప్లాన్ ఎందుకు అమలు చేయరు?

### - బి.ఆర్.ఎస్‌పై జ్యోత్స్న ధ్వజం

తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలుగా అధికారంలో వున్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం బిసి సబ్ ప్లాన్ ఎందుకు అమలు చేయలేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబునాయుడు సీఎంగా బిసి సబ్ ప్లాన్ ను సమర్ధంగా అమలు జరిపిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో " క్యాస్ట్ సెన్సస్ - బిసి సబ్ ప్లాన్ " అన్న అంశంపై జరిగిన సదస్సులో ఆమె ప్రసంగించారు. జ్యోత్స్న తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి బిసి సంక్షేమం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో బిసి లకు అన్నిరంగాలలో సాధికారిత చేకూరిందని చెప్పారు. స్థానిక సంస్థలు, విద్య ఉద్యోగ అవకాశాలలో తెలుగుదేశం పార్టీ బిసిలకు రిజర్వేషన్ లు కల్పించిందని, ఆమె వివరించారు. బిసిల గురించి మాట్లాడే హక్కు టీడీపికి మాత్రమే వున్నదని ఆమె వెల్లడించారు. బిసిల జనగణనకు సంబంధించి టీడీపి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తీర్మానం చేసిందని, తెలంగాణ లో ఆ దిశగా రాజకీయ పార్టీలు ఎందుకు ప్రయత్నించటం లేదని ఆమె ప్రశ్నించారు.

# సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

## ఎస్సీ వర్గాలకు లోకేష్ హామీ

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటిని పునరుద్ధరించనున్నట్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం చిత్తూరు టీడీపీ కార్యాలయంలో ఎస్సీ వర్గీయులతో లోకేష్ ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో తానూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బాధితుడినేనని చెప్పారు. టీడీపీ కేంద్రకర్యాలయంపై వైసీపీ మూకలు దాడిచేసినప్పుడు అక్కడకు వచ్చి ఫోటోలు తీస్తున్న నాయక్ అనే సి బిని పార్టీ కార్యకర్తలు ప్రశ్నించినప్పుడు తనపైనా అట్రాసిటీ కేసు పెట్టారని చెప్పారు. పులివెందులలో ఎస్సీ మహిళ నాగమ్మ ను అత్యాచారం చేసి, హత్యచేస్తే ఇంతవరకు ఆ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయలేదని విమర్శించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించటానికి వెళ్ళిన వంగలపూడి అనిత, ఎం ఎస్ రాజులపై అట్రాసిటీ కేసు పెట్టారని తెలిపారు. అమరవతిలోనూ దళిత రైతులపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారన్నారు. దళితులపైనే ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టిన సంఘటన దేశంలో ఎక్కడా చోటుచేసుకోలేదన్నారు.

టీడీపీ హాయంలో ఎస్సీల కోసం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను ఎందుకు రద్దు చేశారో మంత్రి నాగార్జున సమాధానం చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమమానికి టీడీపీ హయాంలో ఎంత వ్యయం చేసింది చర్చించేందుకు బహిరంగ చర్చకు రాగలరా అని ప్రశ్నించారు. మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్ లు పెట్టి ఎన్ని నిధులు ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులలో పేదరికం వుండకూడనేది చంద్రబాబు లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారిగా దళితుడైన బలయోగిని, లోకసభ స్పీకర్ గా, ప్రతిభాభారతిని అసెంబ్లి స్పీకర్ గా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. విదేశీవిద్య ద్వారా ప్రభుత్వమే డబ్బులుయిచ్చి విదేశాలలో చదువు చెప్పించి దళితుల్ని అభివృద్ధి చేయాల్ని చంద్రబాబు భావించారని ఆయన వివరించారు. దళిత పిల్లలకు కార్పొరేట్ విద్యానందించేలా బెస్ట్ అవైలబుల్ స్కూల్ విధానాన్ని చంద్రబాబు ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు.

తాను పంచాయతీరాజ్ శాఖామంత్రిగా వున్నప్పుడు దళితకాలనీలలో సిసి రోడ్లు, డ్రెయిన్ లు, ఎల్ ఈ డి లైట్ లు ఏర్పాటు చేసినట్టు లోకేష్ వెల్లడించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత కాలనీలలో ఒక్క రోడ్డు అయినా వేశారా? మంత్రి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో దళితుల చేతుల్లో వున్న భూముల సంఖ్య పెరుగుతూ వస్తే, వైసీపీ హయాంలో తగ్గుతూ వచ్చిందని చెప్పారు. వైసీపీ గూండాలు దళితులను బెదిరించి భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. నారాయణస్వామి కి ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి, జగన్, పెద్దిరెడ్డి, వున్న చోట ఆయన కూర్చునేందుకు కుర్చీకూడా ఇవ్వకుండా దళితుల గౌరవాన్ని మంటగలిపారాని లోకేష్ విమర్శించారు. యువగళం తో దళితులంతా చేయికలిపి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అప్పుడే సైకోపాలనకు చరమగీతం పాడగలమన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# యువనేతకు జననీరాజనం

చిత్తూరు: యువనేత లోకేష్ చేపట్టిన యువగళం 11వరోజు పాదయాత్ర చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మంగసముద్రం నుంచి సోమవారం ప్రారంభమైంది. చిత్తూరులో యువనేత పాదయాత్రకు జనం నీరాజనాలు పలికారు. ఉదయం క్యాంప్ సైట్ లో సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో అభిమానులతో ఫోటోలు దిగిన లోకేష్ అనంతరం పాదయాత్ర ప్రారంభించారు. యాత్ర ప్రారంభంలో లోకేష్ ను బీమా మిత్రులు కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. చంద్రన్న బీమా, డ్వాక్రామహిళలకు అభయహస్తం వంటి పథకాలను విజయవంతమయ్యేలా సేవలందించిన తమను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క కలంపోటుతో తొలగించిందని ఆవేదన వ్యక్తంచేశారు.
మంగసముద్రంలో భారీగజమాలతో లోకేష్ ను సత్కరించారు. సంతపేటలో ఇటీవల మృతిచెందిన టీడీపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జహంగీర్ ఖాన్ కు యువనేత లోకేష్ నివాళులర్పించారు. జహంగీర్ ఖాన్ కుటుంబానికి అన్నివిధాలా పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. పాదయాత్ర రహదారిలో



సంతపేట వద్ద బీడీ కార్మికులు లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. తమకు కనీస వేతనాలు అమలుచేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, పక్కా ఇళ్ల మంజూరుచేయాలని కోరారు. కోర్టు సమీపంలో న్యాయవాదులు యువనేతను కలిసి సంఘీభావంగా కొద్దిసేపు పాదయాత్రలో పాల్గొన్నారు. యువన్యాయవాదుల వృత్తినైపుణ్యం కోసం లా అకాడమీని



ఏర్పాటుచేయాలని, మార్కెట్ ధరకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఆ తర్వాత ఎపిఎస్పీడిసిఎల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు కలిసి తమ కష్టాలను యువనేత దృష్టికి తెచ్చారు. తమను పర్మినెంట్ చేస్తానని జగన్ పాదయాత్రలో హామీ ఇచ్చి మోసం చేశాడని, డిఏలు కూడా ఇవ్వడంలేదని వాపోయారు. లోకేష్ స్పందిస్తూ కనీస వేతనాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం



మోసగించిందని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చి ముందుకు సాగారు. చిత్తూరు దర్గా చౌక్ లో ముస్లిం మహిళలు లోకేష్ కు ఘనస్వాగతం పలికారు.

పాదయాత్రలో యువనేత దృష్టికి సమస్యలు

జీతాలు పెంచుతామని సీఎం మోసం చేశారు
- ఆర్.మాత, పారిశుధ్య కార్మికురాలు, 8వ వార్డు చిత్తూరు.

పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచుతామని జగన్



హామీ ఇస్తే నమ్మి ఓట్లేశాం. పీఎఫ్ పోగా చేతికి రూ.13 వేలు మాత్రమే వస్తున్నాయి. కాంట్రాక్టు ఉద్యోగులతో సమానంగా జీతం ఇస్తామని చెప్పారు. కానీ అమలు చేయలేదు. ఎన్నిసార్లు ఆందోళనలు చేసినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నేను 7 సంవత్సరాల నుండి పనిచేస్తున్నా.

పర్మినెంట్ చేస్తానని మాటతప్పారు
-కె.అనిత, ఏపీఎస్ పీడీసిఎల్ కాంట్రాక్టు ఉద్యోగి
పాదయాత్రలో ప్రతిచోటా కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. హామీని నెరవేర్చకపోవడమే కాకుండా ఉన్న బెనిఫిట్స్ కూడా తీసేస్తున్నారు. గతంలో భర్తను కోల్పోయిన వారికి వితంతు పెన్షన్ వచ్చేది. కానీ ఇప్పుడు ఇవ్వడం లేదు. ఈ ప్రభుత్వం జీతాలు కూడా పెంచలేదు. రూ.7వేలు ఉన్న మా జీతాన్ని చంద్రబాబు రూ.15 వేలు చేశారు.

10వతేదీ వచ్చినా జీతాలు అందడంలేదు
-పి.విమల, ఏపీఎస్ పీడీసీఎస్ ఉద్యోగి
సీపీఎస్ వారంలో రద్దు చేస్తామన్నారు...ఇప్పుడు అవగాహన లేక హామీ ఇచ్చామని చెప్తున్నారు. పీఆర్సీ విషయంలో దారుణంగా మోసపోయాం. ఇంకా 2 డీఏలు పెండింగులో ఉన్నాయి. జీతాలు వస్తే చాలా అనుకునే పరిస్థితికి వచ్చాం. అవికూడా 1వ తేదీన ఇవ్వాల్సినవి..10వ తేదీ వచ్చినా రావడం లేదు.

వితంతు పెన్షన్ ఇవ్వడం లేదు
-వి.పునీత, చిత్తూరు పట్టణం
నా భర్త గతేడాది ఫిబ్రవరిలో చనిపోయారు. వితంతు పెన్షన్ ఇవ్వండని ఎన్నోసార్లు సచివాలయానికి వెళ్లి అప్లై చేశాను. ఇప్పటి వరకూ స్పందన లేదు. కొత్త పెన్షన్లు మంజూరు చేసిన ప్రతిసారి ఎదురు చూస్తున్నా. అయినా నా పేరు రావడం లేదు. నాకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. బతుకుబండి లాగడం కష్టంగా ఉంది.

కూతురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అని పెన్షన్ తీసేశారు
-జయ కళ్యాణి, చిత్తూరు పట్టణం, పీర్లచావడి
నాకు 6 నెలల క్రితం పెన్షన్ తీసేశారు. నా కూతురు రూ.11.800కు ఔట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తోంది. తనకు 46 ఏళ్ల వయసు. పెళ్లి కూడా చేసుకోలేదు. తనకు ఒంటరి పెన్షన్ ఇవ్వకపోవడమే గాక...నాకున్న పెన్షన్ కూడా తొలగించారు. మా ఇంటి పక్కన రెడ్లున్నారు. వారి కొడుకు అమెరికాలో ఉద్యోగం చేసుకుంటున్నారు. వారికి మోకాళ్ల నొప్పులు ఉన్నాయని రూ.5వేలు ఇస్తున్నారు. ఆయన స్కూటీపై వచ్చి పెన్షన్ తీసుకెళ్తారు. మేమేం పాపం చేశాం.

ఇంటి స్థలం అడిగితే స్థలం లేదంటున్నారు : ఎస్.స్వర్ణ, చిత్తూరు
నేను పదేళ్లుగా అద్దె ఇంట్లో ఉంటున్నా. ఇంటి స్థలానికి అర్జీ ఇస్తే.ప్రభుత్వం స్థలం అయిపోయిందన్నారు. నా ఒక్కదానికి ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద స్థలం లేదా? నేను పదిళ్లలో పాచి పనిచేసుకుని బతుకుతున్నా. నా లాంటి నిరుపేదలకు స్థలం ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి మనసు రావడం లేదు.





## లోకేష్ పాదయాత్రకు ప్రజల మద్దతు ఉంది : కొనకళ్ల నారాయణ

యువగళం పాదయాత్రకు అశేషంగా వస్తున్న ప్రజాధరణతో విఘాదాలు సృష్టిస్తున్నారు. కాన్వాయ్ వాహనాలు సీజ్ చేస్తూ తప్పుడు కేసలు పెడుతున్నారు. పాదయాత్ర ప్రారంభం అయ్యాక ఇప్పటికే నాలుగు కేసులు పెట్టారు. పోలీసులే ఫిర్యాదులు ఇస్తున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. నరసింహారెడ్డి అనే సీఐ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. అనుమతులు ఇచ్చినట్లు ప్రభుత్వం పైకి చెప్తోంది..కానీ అడుగడుగా కేసులు పెడుతోంది. ప్రైవేటు స్థలాల్లో సభలు పెట్టినా అనుమతి నిరాకరిస్తున్నారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా పాదయాత్ర సాగుతుంది.

## ఎన్ని అడ్డంకులనైనా ఎదుర్కొంటాం : దువ్వారపు రామారావు

పాదయాత్ర దిగ్విజయంగా సాగుతోంది. డీజీపీని అనుమతి అడిగాం. షరతులతో అనుమతిచ్చారు. పాదయాత్రకు ఆటంకాలు సృష్టించబోమని చెప్పారు. కానీ టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. బయట వ్యక్తులు కేసులు పెట్టలేదు. పోలీసులే కేసులు పెడుతున్నారు. కంచే చేను మేసినట్లు పోలీసులు తీరు ఉంది. జగన్ పాదయాత్రకు అనుమతి అవసరం లేదన్నారు. లోకేష్ పాదయాత్రకు ప్రజాధరణ లేదు అంటున్నారు. అలాంటప్పుడు మీరెందుకు అడ్డంకులు, ఆందోళన చేస్తున్నారు.? నలుగురు కూడా లేరు, పాదయాత్ర గురించి మేమెందుకు స్పందించాలని రోజా అన్నారు.

## అక్రమ కేసులు కోర్టుల్లో చెల్లవు : ద్వారపురెడ్డి జగదీశ్

పోలీసులు పెట్టే కేసులకు చట్టబద్ధత ఉండదు. గతంలో ఇలాంటి కేసుల్లో మెజిస్ట్రేట్ రిమాండ్ రిజక్ట్ చేసింది. పోలీసులను చూడాలంటే చిరాకుగా ఉందని కోర్టులు అన్నాయి. పోలీసులను అడ్డంపెట్టుకుని పాదయాత్రను అడ్డుకోవాలంటే కుదరదు. లోకేష్ కు ఏదైనా అయితే ప్రజలు తిగరబడతారు. పోలీసులు చెప్పిన చోట మేము మీటింగులు పెట్టాలా.? ప్రజల్లో వ్యతిరేకత రావడంతో నైరాశ్యంలో జగన్ ఉన్నారు. పరిపాలన సక్రమంగా చేస్తే పోలీసులతో వెధవ పనులు ఎందుకు చేయిస్తున్నారు. పోలీసుల సక్రమంగా విధులు నిర్వర్తించాలి. జగన్ ఓడితే తప్పు చేసిన పోలీసులు ఇబ్బంది పడతారు.